

కె.వి.ఎస్.ఎమ్. రఘునాథ్
ఆశీస్సులతో

www.tharanam.net

# తరణం
THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**
**ఆదివారం** డిసెంబరు 17,2023
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం(శ్రీ శోభకృత్ నామ సంవత్సరందక్షిణాయనం - హేమంత ఋతువుమార్గశిర మాసం - శుక్ల పక్షంతిథి:పంచమి రా8.46 వరకు వారం:ఆదివారం (భానువాసరే)నక్షత్రం:శ్రవణం ఉ8.08 వరకుయోగం:వ్యాఘాతం ఉ7.37 వరకుతదుపరి హర్షణం తె4.32వరకుకరణం:బవ ఉ9.52 వరకు తదుపరి బాలువ రా8.46 వరకువర్జ్యం:ఉ11.52 - 1.22
దుర్ముహూర్తము:సా3.57 - 4.41
అమృతకాలం:రా8.50 - 10.20
రాహుకాలం:సా4.30 - 6.00
యమగండ/కేతుకాలం:మ12.00 - 1.30
సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 93 వైఎస్ఆర్/కడప ఆదివారం 17 డిసెంబర్ 2023 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 93 YSR/KADAPA Sunday, 17 December 2023 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# ప్రపంచంలో అతి పెద్ద డైమండ్ భవనం..

### మోదీ చేతుల మీదుగా ప్రారంభం

సూరత్: డిసెంబర్ 16 (తరణం బ్యూరో)ప్రపంచంలోనే అతిపెద్ద భవనం "సూరత్ డైమండ్ బోర్స్"ను ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం ప్రారంభించనున్నారు. రూ.3400 కోట్లతో 35.54 ఎకరాల స్థలంలో నిర్మించిన ఈ భవనం వజ్రాల వ్యాపారానికి ప్రపంచ కేంద్రంగా మారనుంది.డైమండ్ బోర్స్ ప్రపంచంలోనే అతిపెద్ద ఇంటర్‌కనెక్టడ్ భవనం. దాదాపు 4500 కార్యాలయాలను కలిగి ఉన్న ఈ భవనం.. పెంటగాన్‌లో ఉన్న భవనం కంటే పెద్దది కావడం విశేషం. సూరత్‌లో నిర్మించిన ఈ భవనం ప్రపంచంలోనే అతి పెద్ద డైమండ్ ట్రేడింగ్ సెంటర్‌గా మారనుంది. రత్నాల రాజధానిగా పేరొందిన సూరత్‌లోనే 90 శాతం వజ్రాలు తయారవుతాయి. దాదాపు 65,000 మంది డైమండ్ నిపుణులకు ఈ ట్రేడింగ్ సెంటర్ ఒకటే వేదికగా మారనుంది. దీంతో దేశంలో డైమండ్ ట్రేడింగ్ ఒకే గొడుగు కిందకు తెచ్చినట్లవుతుంది. 15 అంతస్తులు ఉన్న ఈ డైమండ్ భవనం 35 ఎకరాల స్థలంలో నిర్మించారు. ఇందులో 4500 కార్యాలయాలు ఉన్నాయి. ఇది తొమ్మిది దీర్ఘచతురస్రాల ఆకారాలను కలిగి ఉంటుంది. ఇవన్నీ ఒకే కేంద్ర భవనంతో కలిపి

ఉంటాయి. ఈ భవనం 6,20,000 చదరపు మీటర్ల స్థలంలో నిర్మించినట్లు నిర్మాణ సంస్థ వెల్లడించింది. పార్కింగ్ స్థలం 20 లక్షల చదరపు అడుగుల మేర ఉంటుందని తెలిపింది. నిర్మాణం పూర్తి కావడానికి నాలుగేళ్ళ పట్టినట్లు పేర్కొంది. వజ్రాల నిపుణులు రైళ్లలో ప్రతి రోజూ ముంబయికి వెళ్లకుండా ఈ భనవం అన్ని రకాలుగా

ఉపయోగపడుతుందని నిర్మాణ సంస్థ సీఈఓ మహేశ్ గాదవి తెలిపారు. అంతర్జాతీయ డిజైన్‌లకు తగ్గట్టుగా భారతీయ ఆర్కిటెక్చర్ సంస్థ మోర్ఫోజెనిసిస్ ఈ భవనాన్ని



రూపొందించింది. ఇజ్రాయెల్‌లోని 80,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న డైమండ్ సెంటర్ కంటే సూరత్‌లోని డైమండ్ బోర్స్ సెంటర్ అతిపెద్దది. ఇజ్రాయెల్ డైమండ్ సెంటర్‌లో కేవలం 1000 కార్యాలయాలే ఉన్నాయి. కానీ సూరత్ డైమండ్ బోర్స్‌లో 4500 ఆఫీస్‌లు ఉన్నాయి

# దేశంలోనే అతిపెద్దదిగా అయోధ్య మసీదు

### 2024లో శంకుస్థాపన



అయోధ్య : డిసెంబర్ 16 (తరణం బ్యూరో)అయోధ్యకు 25 కి.మీ.ల దూరంలోని ధన్నీపుర్‌లో దేశంలోనే అతిపెద్ద మసీదును నిర్మించనున్నారు. తాజ్‌మహల్ కంటే అందంగా ఉండేలా ఈ మసీదును సిద్ధం చేయనున్నట్లు మహమ్మద్ బిన్ అబ్దుల్లా మసీదు అభివృద్ధి కమిటీ ఛైర్మన్, ముంబయికి చెందిన భాజపా నేత హాజీ అరాఫత్ షేక్ తెలిపారు.2024లో నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. ఈ మసీదుకు మక్కాలోని కాబాలో ప్రార్థనలు చేసే ఇమామ్ సహా పలువురు ప్రముఖులను ఆహ్వానిస్తామన్నారు. యూపీ ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో మసీదు నిర్మాణం జరగనుంది. 21 అడుగుల ఎత్తు, 36 అడుగుల వెడల్పు ఉండే ప్రపంచంలోనే అతిపెద్ద ఖురాన్‌ను మసీదులో ప్రదర్శనకు ఉంచనున్నట్లు అరాఫత్ షేక్ తెలిపారు. 9 వేలమంది మహిళలు, పురుషులు ఒకేసారి ప్రార్థనలు చేసుకునేందుకు వీలుగా నిర్మిస్తామన్నారు

# సీఎం జగన్‌కు మళ్లీ తెలంగాణ హైకోర్టు నోటీసులు

### అక్రమాస్తుల కేసుల్లో సత్వర విచారణకు
### జోగయ్య పిటిషన్‌పై విచారణ



హైదరాబాద్: డిసెంబర్ 16 (తరణం బ్యూరో)అక్రమాస్తుల కేసుల విచారణలో జాప్యంపై దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యంలో ఏపీ సీఎం జగన్‌కు తెలంగాణ హైకోర్టు

శుక్రవారం మరోసారి నోటీసులు జారీచేసిందిదర్యాప్తు సంస్థకూ నోటీసులిచ్చింది. గతంలో జారీచేసిన నోటీసులు అందకపోవడంతో ఈ చర్య తీసుకుంది. జగన్‌పై నమోదైన సీబీఐ, ఈడీ కేసులను 2024 ఎన్నికల్లోగా తేల్చేలా ఆదేశాలివ్వాలంటూ మాజీ ఎంపీ, కాపు సంక్షేమసేన వ్యవస్థాపక అధ్యక్షుడు హరిరామ జోగయ్య తెలంగాణ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. నేరచరిత్ర లేని నేతను ఎన్నుకోవాలని ప్రజలు అనుకుంటున్నారని పేర్కొన్నారు. పలు కేసుల్లో నిందితుడిగా ఉన్నా.. ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రస్తుతం జగన్ సీఎం అయ్యారన్నారు. ఈ పిటిషన్‌పై విచారించిన ధర్మాసనం నవంబరు 8న ప్రతివాదులైన జగన్‌కు, సీబీఐకి నోటీసులు జారీచేసింది.దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, టి.వినోద్‌కుమార్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం మరోసారి విచారణ చేపట్టింది. పిటిషనర్ తరపు న్యాయవాది పోలిశెట్టి రాధాకృష్ణ వాదనలు వినిపిస్తూ ప్రతివాదులకు హైకోర్టు నోటీసులు జారీచేసినా న్యాయవాదులెవరూ హాజరుకాలేదని తెలిపారు. అనుమతిస్తే వ్యక్తిగతంగా నోటీసులు అందజేస్తానని కోరారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ కోర్టు జారీచేసిన నోటీసులు అందకపోవడంతో మరోసారి జారీ చేస్తామని, వ్యక్తిగత నోటీసులు అందజేయాల్సిన అవసరం లేదని పేర్కొంది. జగన్‌కు, సీబీఐకి నోటీసులు జారీచేస్తూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సుమోటోగా తీసుకున్న పిటిషన్‌తో పాటు మూడు నెలల తర్వాత విచారణ చేపడతామని వాయిదావేసింది.హైకోర్టులో పిటిషన్లపై విచారణ ఏ దశలో ఉందో చెప్పండిజగన్ అక్రమాస్తుల వ్యవహారంలో సీబీఐ, ఈడీ నమోదుచేసిన కేసుల్లోని నిందితులు హైకోర్టులో దాఖలుచేసిన పిటిషన్లపై విచారణ ఏ దశలో ఉందో చెప్పాలని సీబీఐ, ఈడీలతో పాటు పిటిషనర్ తరఫు న్యాయవాదులకు సీబీఐ ప్రధానకోర్టు న్యాయమూర్తి సీహెచ్.రమేశ్‌బాబు ఆదేశాలు జారీచేశారు. ఏవైనా పిటిషన్లు ఉన్నాయా, వాటిలో స్టే ఉందా అనే వివరాలు సమర్పించాలన్నారు. జగన్‌కు చెందిన జగతి పబ్లికేషన్స్, కార్మెల్ ఏషియా లిమిటెడ్‌ల వాల్యూ నివేదికల కాపీలను అందజేయాలని జగన్ తరఫు న్యాయవాది జి.అశోక్‌రెడ్డికి ఆదేశాలు జారీచేశారు. ఈ కేసుల్లో దాఖలైన సుమారు 130 దాకా డిశ్చార్జి పిటిషన్లపై వాదనలు ముగిశాయి. వీటిపై తదుపరి విచారణను జనవరి 5వ తేదీకి వాయిదా వేశారు

# శ్రీవాణి దర్శన టికెట్ కౌంటర్ మార్పు



తిరుపతి: డిసెంబర్ 16 (తరణం బ్యూరో)రేణిగుంట విమానాశ్రయంలోని శ్రీవాణి (శ్రీ వెంకటేశ్వర ఆలయ నిర్మాణం) దర్శన టికెట్ కౌంటర్ మార్చినట్లు శుక్రవారం తిరుమల తిరుపతి దేవస్థానం పేర్కొంది.డిసెంబరు 16వ తేదీ నుంచి తిరుమల గోకులం విశ్రాంతి భవనంలో టికెట్ల జారీ చేయనున్నట్లు తెలిపింది. దేశ విదేశాల నుంచి తిరుమల శ్రీవారి దర్శనానికి విచ్చేసే విమాన ప్రయాణికుల సౌకర్యార్థం రేణిగుంట విమానాశ్రయంలో ప్రతి రోజు 100 ఆఫ్‌లైన్ శ్రీవాణి టికెట్లను టీటీడీ జారీ చేస్తోంది.విమానాశ్రయంలో శ్రీవాణి టికెట్ల జారీకి అనుమతి లేని కారణంగా డిసెంబరు 16వ తేదీ నుంచి విమానాశ్రయంకు బదులుగా తిరుమల గోకులం విశ్రాంతి భవనంలో జారీ చేయనున్నారు. ప్రతి రోజు 100 టికెట్లను బోర్డింగ్ పాస్ సమర్పించిన భక్తులకు యధావిధిగా శ్రీవాణి దర్శన ఆఫ్‌లైన్ టికెట్లను ఇవ్వడం జరుగుతుందని టీటీడీ ఓ ప్రకటనలో పేర్కొంది. భక్తులు విమానాశ్రయంలో శ్రీవాణి దర్శన టికెట్ కౌంటర్ మార్పును గమనించాలన్నారు

# జగన్ పుట్టినరోజు కానుక-

### విద్యార్ధులకు 4.3 లక్షల ట్యాబ్ లు-
### ఈసారి కొత్త యాప్ లు ఇవే!

అమరావతి : డిసెంబర్ 16 (తరణం బ్యూరో) ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మరోసారి ట్యాబ్లెట్ పీసీల పంపిణీ కోసం ప్రభుత్వం సిద్ధమవుతోంది. గతేడాది 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 5 లక్షలకు పైగా ట్యాబ్ లు పంపిణీ చేసిన ప్రభుత్వం ఈసారి 4.3 లక్షల మందికి ఈ కానుక ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తోంది.అలాగే ఈసారి ఇచ్చే ట్యాబ్ ల్లో పలు మార్పులు కూడా చేస్తున్నారు. హైదరాబాద్ లోని ఇఫ్లూ సహకారంతో విదేశీ భాషలు నేర్చుకునేందుకు వీలుగా కొత్త యాప్ కూడా అందుబాటులోకి తెస్తున్నారు.రాష్ట్రంలో ఈ విద్యాసంవత్సరంలో 8వ తరగతి విద్యార్థులకు 4.3 లక్షల ట్యాబ్ లు అవసరం అవుతాయని అధికారులు అంచనా వేశారు. వీటిలో ఇప్పటికే 2.5 లక్షల ట్యాబ్ లు విజయవాడకు చేరాయి. మరో 1.8 లక్షల ట్యాబ్ లు వచ్చే వారంలో అందుబాటులోకి వస్తాయి. వీటిని ప్రాంతీయ విద్యాశాఖాధికారుల కార్యాలయాలకు పంపుతున్నారు. అక్కడి నుంచి స్కూళ్లకు పంపేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మరోవైపు ఈసారి ఇచ్చే ట్యాబ్ ల సామర్థ్యం పెంపుతో పాటు పలు మార్పులు చేస్తున్నారు.గతేడాది ఇచ్చిన ట్యాబ్ ల్లో ర్యామ్ 3 జీబీ మాత్రమే ఉండగా.. ఈసారి దాన్ని 4జీబీకి పెంచారు. అలాగే గతేడాది 32జీబీ ర్యామ్ ఇంటే ఈసారి దాన్ని 64 జీబీకి పెంచారు. గతేడాది 64 జీబీ ఎస్డీ కార్డు ఇస్తే ఈసారి దాన్ని 256 జీబీకి పెంచారు. స్క్రీన్ సైజు మాత్రం 8.7 అంగుళాలు మాత్రమే ఉంచారు. మరోవైపు ఈసారి ఇచ్చే ట్యాబ్ ల్లో 8వ తరగతి కంటెంట్ తో పాటు 9, 10 తరగతుల ఈ-కంటెంట్ సైతం నింపుతున్నారు. ఈసారి ట్యాబ్ ల్లో రెండు కొత్త యాప్ లు అందుబాటులోకి వస్తున్నాయి.ఈసారి విద్యార్థులకు ఇచ్చే ట్యాబ్ లలో ఈ ట్యూటర్, డ్యులింగో యాప్ లు



అందుబాటులో ఉంచుతున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధ) సాయంతో విద్యార్థుల సందేహాలు నివృత్తి చేసేందుకు వీలుగా ఈ-ట్యూటర్ యాప్ ను, అలాగే ఇఫ్లూ సహకారంతో విదేశీ భాషలు నేర్చుకునేందుకు వీలుగా డ్యులింగో యాప్ ను ఇన్ స్టాల్ చేస్తున్నారు. వీటితో పాటు ఈ-డిక్షనరీ యాప్ కూడా ఇన్ స్టాల్ చేస్తున్నారు. అలాగే భవిష్యత్తులో ఇంటర్ సిలబస్ ను కూడా నింపేలా ఈ ట్యాబ్ ల్లో స్పేస్ అందుబాటులో ఉంచుతున్నారు.

# పార్లమెంట్ భద్రతా వైఫల్యం:

### నిరుద్యోగం, ద్రవ్యోల్బణమే కారణం'

ఢిల్లీ: డిసెంబర్ 16 (తరణం బ్యూరో)దేశంలోని పెరిగిపోయిన యువత నిరుద్యోగానికి కారణం నరేంద్ర మోదీ ప్రభుత్వ విధానాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఎంపీ రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారుఆయన శనివారం మొదటి సారీ పార్లమెంట్ భద్రత వైఫల్యంపై మీడియాతో మాట్లాడారు.పార్లమెంట్ భద్రత వైఫల్యం వంటి ఘటనలు జరగడానికి కారణం యువతకు సరైన ఉద్యోగ అవకాశాలు కల్పించకపోవడమని అన్నారు. దేశంలో నిరుద్యోగమనే అతిపెద్ద సమస్యను ఎదుర్కోవడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని తెలిపారు. మోదీ పాలసీలు నిరుద్యోగం, ద్రవ్యోల్బణాన్ని పెంచుతున్నాయని దుయ్యబట్టారు.పార్లమెంట్ భద్రతా వైఫల్యం జరిగింది నిజమేనని.. అయితే లోక్ సభలో ఈ ఘటన ఎందుకు చోటు చేసుకుంది? ప్రస్తుతం దేశంలో నిరుద్యోగం అతి పెద్ద సమస్యగా మారిందని అన్నారు. కేవలం యువత నిరుద్యోగం ప్రధాని మోదీ అవలంభిస్తున్న విధానాల వల్లనే పెరిగిందని ధ్వజమెత్తారు. దీంతో దేశంలోని యువత ఉద్యోగాలను పొందలేకపోతున్నారని అన్నారు.మోదీ విధానాల వల్ల దేశంలో పెరుగుతున్న.. నిరుద్యోగం, ద్రవ్యోల్బణమే పార్లమెంట్ భద్రతా వైఫల్యం వెనకాల ప్రధాన కారణాలుగా ఉన్నాయని రాహుల్‌గాంధీ ఆరోపించారు. పార్లమెంట్ ఘటనకు సంబంధించిన అరెస్టు అయిన నిందితుల్లో ముగ్గురూ నిరుద్యోగ బాధితులు ఉన్నారు. నిందితులు ఉద్యోగాలు రాక చాలా నిరుత్సాహంతో ఉన్నట్లు వారి కుటుంబ సభ్యులు కూడా తెలియజేసిన సంగతి తెలిసిందే.

# చేనేత కార్మికులకు ఎల్లవేళలా జనసేన పార్టీ అండగా ఉంటుంది.

## రాజంపేట జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు



సిద్ధవటం డిసెంబర్ 16(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) శనివారం సిద్దవటం మండల పరిధిలోని పార్వతీపురం, ఉప్పరపల్లి గ్రామాల్లో చేనేత కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకొన్న జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వం చేనేతలకు మొండి చేయి చూపిందన్నారు. చేనేత కార్మికులను ఆదుకుంటాం అని చెప్పి నట్టేట ముంచింది ప్రస్తుతం వున్న ఈ ప్రభుత్వం. తక్షణమే చేనేత కార్మికులను అన్నిరకాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేసారు. 2024 లో జనసేన టిడిపి కూటమిలో ప్రభుత్వం ఏర్పాటు చేశాక వారికి ఉచిత విద్య ,హెల్త్ కార్డులు, ఆర్థిక చేయుత, ముడి సరుకులు ,మగ్గాల మీద సబ్సిడీ, పింఛన్లు మరియు సబ్సిడీ తో కూడిన రుణాలు అందించగలమని తెలిపారు. ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు మాజీ జెడ్పీటీసీ యల్లటూరు శివ రామ రాజు,రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య,చింతల రామకృష్ణ, కొట్టే రాజేష్,కత్తి సుబ్బరాయుడు,ఆకుల చలపతి,అబ్బిగారి గోపాల్, రామా శ్రీనివాస్,సుంకేశుల చౌదయ్య,కట్టా మల్లి,వంశీ,రవి,దాసు, పసుపులేటి కళ్యాణ్,ఆవుల రాజా,అతిగారి ఐవరయ్య,దుగ్గి సుబ్బయ్య,కోనేటి హరి రాయల్,ప్రశాంత్,నవీన్,పత్తి నారాయణచిట్టే బాస్కర్,,రాజా ఆచారి, శ్రీనివాసుల రెడ్డి,నివాస్,సుహీల్,కళ్యణ్,సందీప్,వీరమహిళలు లోక,లక్ష్మీ దేవి,భారతి,గీత,సుబ్బమ్మ, వెంకటసుబ్బమ్మ,వాణి,సుజాత,ఆదిలక్ష్మి, వర లక్ష్మీ, సుకన్య, తదితరులు పాల్గొన్నారు.లి

# అంగన్వాడి కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలి

## -కాంగ్రెస్ పార్టీ, కడప.

కడప, చిన్న చౌక్, డిసెంబరు-15-(తరణం విలేఖరి)-రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు చేస్తున్నసమ్మె శనివారానికి 5వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కడపఅర్బన్, గ్రామీణప్రాజెక్టు కార్యాలయాలఎదుట నిరసన తెలుపుతున్నవారికి కాంగ్రెస్ పార్టీ నగరఅధ్యక్షులు వై. విష్ణు ప్రితమ్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా విష్ణు ప్రితమ్ రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీలతోపాటు సామాన్య జనాన్నికూడా ముఖ్యమంత్రి మోసంచేశారని విమర్శించారు. సిబ్బందిని వేదిస్తున్నారని, అసలు విధులు పక్కనపెట్టి పార్టీకార్యక్రమాలకు వెళ్ళమంటున్నారని, వారికి గట్టిసమాధానం చెప్పాలని సూచించారు. తాము ఆడవాళ్ళంకాదు మహాశక్తులమని గుర్తించేలా చేయాలన్నారు. తనకుమించిన మహిళాపక్షపాతి మరెవరు లేనట్టు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చిన జగన్.... అదే మహిళలు తమ సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు రోడ్డుఎక్కి నిరసన తెలుపుతున్నా.... ఆందోళన చేస్తున్నా..... కనీసం వారిసమస్యలు ఏంటని అడిగిన పాపాన పోలేదని వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టగానే 2019 జూన్ లో అంగన్వాడీ కార్యకర్తల వేతనాన్ని 1000 రూపాయలు చొప్పున పెంచింది. దీంతో వారి వేతనం 11,500 చేరింది. ఒకచేత్తో ఇచ్చి మరోచేత్తో లాక్కోవడంలో ఆరితేరిపోయిన జగన్ అంగన్వాడీలకు రూ.1000 పెంచి వారికిచ్చే సంక్షేమ పథకాలకు ఎసరు పెట్టారు. రూ.1000 పెంపుతో గ్రామీణ ప్రాంతాల్లోని అంగన్వాడీ కార్యకర్తల వేతనం నవరత్నాల పథకాల అమలకు నిర్దేశించిన రూ.10,000 ఆదాయ పరిమితి నిబంధనను దాటిపోయింది. దీంతో సంక్షేమ పథకాలు వారికి వర్తించకుండా చేశారు. అమ్మఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, చేయూతతోపాటు ఒంటరి, వితంతు, దివ్యాంగ పింఛన్లు తీసేశారు. రాష్ట్రవ్యాప్తంగా 55,607 అంగన్వాడీ కేంద్రాలుంటే అం దులో సుమారు 46,899 కేంద్రాలు గ్రామీణ ప్రాంతాల్లోనే ఉన్నాయి. ఇక్కడ పనిచేసే కార్యకర్తలకు సంక్షేమ పథకాల్లో కోతపడిందని, అంగన్వాడీ కేంద్రాలకువచ్చే గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు నాణ్యమైన ఆహారంపెట్టాలని ఆదేశించే వైకాపా ప్రభుత్వం మెనూచార్జీలు పెంచాలని అంగన్వాడీలు గగ్గోలుపెడుతున్న పట్టించుకోవడంలేదు. నిత్యవసరాల ధరలు ఏటికేడు రెట్టింపు అవుతున్నాయి. లబ్ధిదారుల సంఖ్యనుబట్టి సరాసరి ఒక్కో అంగన్వాడి కేంద్రానికి నెలకు రూ.1500-2000 వరకు వంటఖర్చు వస్తుందని వారు చెబుతున్నప్పటికి ప్రభుత్వం పెదచెవిన పెడుతుందని,గ్యాస్ బండ భారము అంగన్వాడీ కార్యకర్తలపైనే వేస్తోందని,



రోజుకు గర్భిణీలు, బాలింతలకు ఒక్కొక్కరికి రూ.1.75 పైసలు, 3-6 ఏళ్లలోపు చిన్నారులకు 50 పైసల చొప్పున ప్రభుత్వం గ్యాస్ వినియోగానికి చెల్లిస్తోంది. కొన్నికేంద్రాల్లో కార్యకర్తలకు గ్యాస్ పై నెలకు రూ.500-800 వరకు చేతినుంచి పడుతోందని తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలకు గ్రాట్యూటీని వర్తింపజేయాలని దేశ సర్వోన్నత న్యాయస్థానం గతేడాది తీర్పుఇచ్చింది. దాని అమలుకు చర్యలు తీసుకోవాలని అంగన్వాడీలు విన్నవిస్తున్నప్పటికి ప్రభుత్వంనుండి స్పందనలేదు. పదవీ విరమణచేసిన కార్యకర్తలకు గత ప్రభుత్వంలో రూ. 50,000 ఇచ్చేవారు దాన్ని రూ.5 లక్షలకు పెంచాలని వారు కోరుతున్నారు. కానీ ఇప్పటికే పదవీ విరమణ చేసిన చాలా మందికి రూ.50 వేలు కూడా ఇవ్వలేదని ఆయన ఈ సందర్భంగా ఆరోపించారు. ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలపై స్పందించకపోగా, దుర్మార్గంగా వ్యవహరిస్తూ కేంద్రాల తాళాలు పగలగొట్టడం దారుణమని, అంగన్వాడీ కార్యకర్తలను బెదిరించాలనుకోవడం ప్రభుత్వ మూర త్వమే అవుతుందని, అంగన్వాడి కార్యకర్తల %శ్రీ%పై అణిచివేత చర్యలుమాని వారిని చర్చలకు పిలిపించి న్యాయమైన వారి సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాని డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో పిసిసి రాష్ట్రకార్యదర్శి చీకటి చార్లెస్, సీనియర్ నాయకులు వెంకటరమణారెడ్డి, ఆర్టీఐ రాష్ట్ర చైర్మన్ కోటపాటి లక్ష్మయ్య, కార్మికవిభాగం రాష్ట్రఅధ్యక్షులు చెప్పలి పుల్లయ్య, మైనార్టీ రాష్ట్రఉపాధ్యక్షులు పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, ఓబీసీ రాష్ట్రఉపాధ్యక్షులు కోపూరి శ్రీనివాసులు, ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు, మైనార్టీ జిల్లాఅధ్యక్షులు ఖాదర్ ఖాన్, యూత్ కాంగ్రెస్ జిల్లాఉపాధ్యక్షులు మధు రెడ్డి, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా పార్టీ నుండిటిడిపి పార్టీలోకి చేరిక..

## 30 కుటుంబాలను కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి..



నెల్లూరు డిసెంబర్ 16(తరణం బ్యూరో )మనుబోలు మండలం వీరంపల్లి పంచాయితీ పరిధిలోని లింగారెడ్డిపల్లి గ్రామంలో టిడిపిఅధ్వర్యంలో జరిగిన బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ మంత్రి సోమిరెడ్డిచంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్ళి టిడిపి చేపట్టబోయే సంక్షేమ పథకాలు వివరించి కరపత్రాలు అందజేశారు. జగనన్న కాలనీలో పడిపోయిన ఇంటి నిర్మాణాలను ఆయనపరిశీలించారు. అనంతరం సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సమక్షంలో 30కుటుంబాల వారుటిడిపిలో చేరాడు.వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రిసోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ...వైకాపా పాలనలో ప్రజలు సంతోషంగా లేరన్నారు. ఇక్కడ ఇద్దరు గిరిజనుల ఉద్యోగాలను తొలగించిన ఘనత వైకాపాదేనన్నారు. వరదకారణంగా నష్టపోయిన కుటుంబాలకు సాయం అందడంలేదని,టిడిపి హయాంలో ఒక్కో కుటుంబానికి 4వేల రూపాయలు ఇచ్చినట్లు గుర్తుచేశారు. ఇకనైనా ప్రభుత్వం పేదలందరికీ సాయం అందించాలని ఆయన వివరించారు. ఇంకా మరికొందరు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాలి రామకిష్టారెడ్డి, పొన్నూరు రామక్రిష్ణయ్య. మస్తాన్ నాయుడు, ప్రసాద్, రాజాగౌడ్, రాజా యాదవ్, సానె వెంకటరమణయ్య,చల్లగిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవకు ప్రతిరూపం.

## తెలంగాణ గవర్నర్ తమిళసై చేతులమీదుగా అవార్డు అందుకున్న కరాటే మాస్టర్ డాక్టర్ ఏ.ఆర్. సురేష్.

మదనపల్లె డిసెంబర్ 16, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :సామాజిక సేవకు ప్రతిరూపంగా, కరాటే శిక్షణలో మాస్టర్ గా అందిస్తున్న సేవలను గుర్తిస్తూ తెలంగాణ గవర్నర్ తమిళసై చేతులమీదుగా డబ్యూకేఎంఏ ఎక్సలెన్సీ అవార్డు గ్రాండ్ మాస్టర్ డాక్టర్ ఏ.ఆర్. సురేష్ అందుకొన్నారు. శనివారం తమిళనాడు రాజధాని చెన్నైలో హెూటల్ రమదా వేదికగా జరిగిన కార్యక్రమంలో అలాగే చెన్నై వరల్డ్ కరాటే మాస్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బాల మురుగన్ డాక్టర్ ఏ.ఆర్. సురేష్ సేవను కొనియాడారు.కరాటే శిక్షణలో అత్యుత్తమ మాస్టర్గా దేశ, విదేశాలలో బహుమతులు సాధించడంతో పాటు మదనపల్లె యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసి కరాటే విద్యలో ప్రతిభా వంతులను తయారు చేయడంలో అత్యుత్తమ కోచ్ డాక్టర్ ఏ.ఆర్.సురేష్ గుర్తింపు పొందారని కొనియాడారు. అలాగే పలువురు వక్తలు మాట్లాడుతూ మదనపల్లె యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఏ.ఆర్. సురేష్ కరాటే నందు చేసిన సేవా కార్యక్రమాలను కొనియాడారు. కరాటే విద్య ద్వారా తనను తాను ఎలా రక్షించుకోవాలో తెలియజేస్తూ ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, జూనియర్ కాలేజీలు, మహిళ కళాశాలలో విద్యార్థినుల కు కరాటే, ఆత్మరక్షణపై ఉచిత అవగాహన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. పేద విద్యార్థులకు కరాటేలో ఉచిత శిక్షణ ఇవ్వడంతో పాటు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జరిగే కరాటే పోటీలకు వారిని



సొంత ఖర్చులతో తీసుకెళ్లడం జరిగిందన్నారు. యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ద్వారా శిక్షణ పొందిన విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో బహుమతులు కైవసం చేసుకోవడం ద్వారా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఎంతో పేరు గడించారని వెల్లడించారు. ముఖ్యంగా మహిళా పోలీసులకు, షీటీం, సిపిఓలు గ్రామీణ ప్రాంతాలలో మహిళలు, విద్యార్థులకు ఆత్మరక్షణపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి పోలీసు అధికారుల ప్రశంసలు అందుకున్నారని గుర్తు చేశారు. సురేష్ సేవలకు ఉత్తమ కోచ్ గా విశిష్ట పురస్కారం అందిస్తున్నట్లు వివరించారు. అనంతరం గ్రాండ్ మాస్టర్ డాక్టర్ ఏ.ఆర్. సురేష్ మాట్లాడుతూ 1991లో మదనపల్లె యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉత్తమ కోచ్ అవార్డు రావడం ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ అవార్డు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పలువురు ప్రముఖులు, కరాటే విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

# అంగన్వాడీ కార్యకర్తలకు అండగా ఉంటాం

## - మైదుకూరు తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్



బ్రహ్మంగారి మఠం, డిసెంబర్ 16(తరణం విలేఖరి) : మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద ఐదు రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు బాసట నిలుస్తానని మైదుకూరు తెదేపా నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ టీటీడీ చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలకు పనికి తగ్గ వేతనం ఇవ్వాలని వారి కోరికలను వెంటనే అమలు చేయాలని వైకాపా ప్రభుత్వం పై మండిపడ్డారు. 2024 లో వచ్చేది తెలుగుదేశమేనని అంగన్వాడి కార్యకర్తలకు అన్ని సదుపాయాలు కలిగేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను చిత్తశుద్ధితో పనిచేయాలి..

## వ్యవసాయ శాఖమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి. జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ



నెల్లూరు డిసెంబర్ 16(తరణం బ్యూరో )జిల్లా పరిషత్ వేదికగా ఎంపిపి, జడ్పిటిసి సభ్యులు ప్రస్తావించిన ప్రజా సమస్యలను మరింత చిత్తశుద్దితో పరిష్కరించేలా అధికారులు కృషిచేయాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామాత్యులు కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామాత్యులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆర్. కూర్మనాథ్, ఎంపిపి, జడ్పిటిసి సభ్యులు అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆర్. కూర్మనాథ్ లతో కలసి విజయదీపికను ఆవిష్కరించారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ.. ఇటీవల సంభవించిన మిచౌంగ్ తుఫాన్ కారణంగా జిల్లాలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా, ముఖ్యమంత్రి ఆదేశాలు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సూచనలతో, జిల్లా ప్రత్యేక అధికారులు హరికిరణ్, చక్రధర్ బాబు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పి నాయకత్వంతో జిల్లా యంత్రాంగం పటిష్టంగా సమర్దవంతంగా పనిచేయడం జరిగిందని, ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి ప్రత్యేక దన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆమె అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యా రంగం పట్ల ప్రత్యేక శ్రద్ద పెట్టి, సమాజంలో ఉన్న పిల్లలను మంచి పౌరులుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో అనేక సంస్కరణలను తీసుకురావడం జరిగిదన్నారు. అందులో బాగంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గా నా వంతు కృషితో ఎంపిపి, జడ్పిటిసి సభ్యుల సహకారంతో ఈ సంవత్సరం 10వ తరగతి చదువుచున్న విద్యార్థులు మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో విజయదీపికను ప్రచురించి, విద్యార్థులకు అందచేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ, జిల్లా విద్యాశాఖ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, జిల్లా పశు సంవర్ధక శాఖ, చేనేత మరియు జౌళి శాఖ, జిల్లా ఖాదీ బోర్డు శాఖ తదితర శాఖలకు సంబంధించిన అజెండా అంశాలపై ఎంపిపి, జడ్పిటిసి సభ్యులు అనేక సమస్యలను ప్రస్తావించడం జరిగింది. పంచాయతీ రాజ్ శాఖలో బిల్స్ పెండింగ్లో వున్న అంశాన్ని మర్రిపాడు జడ్పిటిసి సభ్యులు ప్రస్తావించగా, సచివాలయాల్లో పనిచేస్తున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ స్థాయిలోనే బిల్స్ సిద్ధం చేయాలని, ఆ మేరకు ఆదేశాలు ఇవ్వాలని మంత్రి, పంచాయతీ రాజ్ ఎస్.ఈ ని ఆదేశించారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని మర్రిపాడు జడ్పిటిసి సభ్యులు ప్రస్తావించగా, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రేషనలైజేషన్ చేసి అన్నీ ప్రాంతాలకు ప్రాధాన్యత ఇచ్చి సర్దుబాటు చేశామన్నారు. వాకాడు మండలంలో తుఫాన్ వలన నష్టపోయిన వారందరికీ నిత్యావసరాలు, ప్రభుత్వ సాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని వాకాడు జడ్పిటిసి సభ్యులు మంత్రి దృష్టికి తీసుకురాగా, అర్హులైన అందరికి తుఫాన్ నష్ట పరిహారం అందేలా తిరుపతి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి తగినచర్యలుతీసుకుంటామన్నారు. ఇంకా పలువురు సభ్యులు తమ మండలాల్లో నెలకొని వున్న సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని కోరారు.మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ...జిల్లా పరిషత్ వేదికగా ఎంపిపి, జడ్పిటిసి సభ్యులు తీసుకొచ్చిన ప్రజా సమస్యలను మరింత చిత్తశుద్దితో పరిష్కరించేలా అధికారులు కృషి చేయాలన్నారు. సమావేశంలో సభ్యులు ప్రస్తావించిన అంశాలను, సమస్యలను సంబంధిత శాఖల అధికారులు నోట్ చేసుకోవడం, వాటికి సమాధానాలు ఇవ్వడం, అలాగే ఆ సమస్యల పరిష్కారానికి ఏ ఏ చర్యలు తీసుకున్నారో సభ్యులకు తెలియచేయడం కచ్చితంగా జరగాలన్నారు. ఇటీవల సంభవించిన మిచౌంగ్ తుఫాన్ సమయంలో ముందస్తు చర్యలు తీసుకోవడంలోగాని, సహాయక చర్యలు చేపట్టడంలో జిల్లా యంత్రాంగం సమర్ధవంతంగా పనిచేయడంతో ఎక్కడా ఆస్తి, ప్రాణ నష్టం జరగలేదని, ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగానికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది మరింత సమర్ధవంతంగా నిద్రాహారాలు మాని కష్టపడి పనిచేసి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ హృదయ పూర్వక ధన్యావాదాలు తెలుపుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ కలెక్టర్ కూర్మనాథ్, జిల్లా పరిషత్ సిఇఒ చిరంజీవి, విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డిఎఫ్ఓ చంద్రశేఖర రావు, డిఆర్డిఏ, డ్వామా, హౌసింగ్, ఎపిఎంఐపి పీడీ లు సాంబశివా రెడ్డి, వెంకట్రావు, నాగరాజు, శ్రీనివాసులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పెంచలయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి గంగాభవాని, పశు సంవర్ధక శాఖ జేడి మహేశ్వరుడు, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పిడి హేన సుజన, డిపిఓ సుస్మిత, జిల్లా వ్యవసాయ శాఖాధికారి సత్య వాణి, ఇరిగేషన్, ఆర్ అండ్ బి., ఆర్ డబ్ల్యూఎస్., ఎపిఎస్పిడిసిఎల్ ఎస్ఈ లు కృష్ణమోహన్, గంగాధర్, రంగవర ప్రసాద్, జిల్లా జౌళిశాఖ ఎడి ఆనంద కుమార్ తదితరులు పాల్గొన్నారు.

17.12_Thur-Tharanam 1-8.qxd 12/16/2023 8:02 PM Page 3



# సామాన్యుడు నడ్డి విరుస్తున్న జగన్ రెడ్డి ప్రభుత్వం

## - కొణతాల వెంకటరావు



(అనకాపల్లి.డిసెంబర్16, తరణం ప్రతినిధి) రాజకీయాల్లో ఫ్యాక్షన్ కు తోడు పాలనలోనూ ఫ్యాక్షన్ తరహా వీర బాధడంటే ఏంటో జనానికి రుచి చూపించిన జగన్ రెడ్డి ప్రభుత్వానికి చుక్కలు చూపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు జగన్ రెడ్డి పై విరుచుకుపడ్డారు,నాలుగున్నర సంవత్సరాలుగా వైసిపి ప్రభుత్వం ఉద్యోగులను, ఆశా వర్కర్లను,అంగన్వాడి వర్కర్లను,మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు,నిరుద్యోగ యువకులను, ఉపాధ్యాయులను,సిపిఎస్ ఉద్యోగులను,ఇలా కోటి 50 లక్షల మందిని వేధించడం వల్ల వైసిపి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత చూపుతున్నారని, రానున్న ఎన్నికల్లో జగన్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని వెంకటరావు అన్నారు.గతంలో వీరందరూ జగన్ రెడ్డి మోసపూరతమైన హామీలు మాటలకు నమ్మి వైసీపీని గెలిపించారని ఇప్పుడు వీరందరూ బాధితులేనని,గత ఎన్నికల్లో వైసీపీకి తెలుగుదేశం పార్టీకి వ్యత్యాసం 33 లక్షల ఓట్లు మాత్రమేనని ఇప్పుడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా కోటి మంది ఓటర్ల ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని వచ్చే ఎన్నికల్లో వైసిపి కనుమరుగడ అవడం ఖాయమని వెంకటరావు జోష్యం చెప్పారు.జగన్ రెడ్డి పన్నులు బాదుడు 20 వేల కోట్లు పెట్రోల్ డీజిల్ పై ముక్కు పిండి భారీగా వసూలు చేసుకున్నారని,బస్ చార్జీల రూపంలో 5300 కోట్లు దారుణంగా విధించారని కరెంటు చార్జీలు పదిసార్లు పెంచి 25 వేల కోట్ల రూపాయలు వినియోగదారులను దోచుకున్నారని,విలువ ఆధారిత పన్ను ఇంటి పన్ను 15% ప్రతి సంవత్సరం పెంచి 1000 కోట్లు వేసారని భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి అవకాశాలకు దెబ్బ కొట్టి ఇసుక అమ్ముకొని 4200 కోట్లు ప్రజలపై భారం వేశారని ఇక మద్య నిషేధం విధిస్తామని చెప్పి మద్యం సేవించే వారిపై ధరలు పెంచి 34 వేల కోట్లు భారం వేసారని తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఇచ్చిన గృహాలపై ఓటిఎస్ పేరుతో 4000 కోట్ల రూపాయలు పేద ప్రజలపై దారుణంగా వసూలు చేశారని,ఇలా రిజిస్ట్రేషన్ లపై 1000 కోట్లు,కొత్త వాహనాల కొనుగోలుపై 1050 కోట్లు,పీజీ విద్యార్థులపై 1400 కోట్లు చెత్త పన్ను 400 కోట్లు,ఇలా ప్రజలపై పడి పన్నులు రూపంలో దోచుకుని ప్రజలకు సంక్షేమ పథకాలు 2 లక్షల 38 వేల మందికి అందిస్తున్నామని,10 లక్షలు అప్పులు చేసి ఇచ్చింది గోరంత చెప్పేది కొండంత,ఇక జగన్ రెడ్డి ప్రభుత్వ కార్యకలాపాలకు విదేశాల పర్యటనకు విచ్చలవిడిగా ఖర్చులు సుమారు 800 కోట్ల రూపాయలు ఉంటుందని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ వచ్చే ఎన్నికల్లో నన్నే గెలిపించాలని వగల ఏడుపులు ఏడుస్తున్నారని దీనంగా మరొక్కసారి మోసం చేయడానికి శంకుస్థాపనలు నిరుద్యోగులకు ఉద్యోగాలని హడావిడిగా నోటిఫికేషన్లు పెన్షన్ లు 3000 వేలు, ఆరోగ్యశ్రీ 25 లక్షలకు చేయడం విశాఖపట్నంలో మెట్రో రైలు ఇప్పుడే జ్ఞాపకం వస్తున్నాయని ఇవన్నీ ప్రజల్ని మోసం చేయడానికి తప్ప వచ్చే ప్రభుత్వం చేయవలసిన పనులను మేమే చేస్తామని ఆర్భాట ప్రకటనలు చేస్తున్నారని జగన్ రెడ్డి పై విరుచుకుపడ్డారు.విలేకరుల సమావేశంలో కాండ్రేగుల సత్యనారాయణ కొణతాల కారుబాబు తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్లకు బట్టలు పంపిణీ చేసిన రాజంపేట ఎమ్మెల్యే

## మేడా మల్లికార్జున రెడ్డి




సిద్ధవటం డిసెంబర్16 (పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) మండలంలో పనిచేస్తున్న 209 మంది గ్రామ వలంటీర్లకు రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున్రెడ్డి రెండు జతల దుస్తులు,ఒక బ్యాగు పంపిణీ చేశారు శనివారం మండల కేంద్రమైన సిద్దవటం ఎంపిడిఓ సభా భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వాలంటీర్లకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 21 న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో తమ సంస్థ యంఆర్కెఆర్ కన్స్ట్రక్షన్ తరపున బట్టలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు మండల అధికారులు పాల్గొన్నారు

# కార్మికులకు బకాయిపడ్డ జీతాలు చెల్లించకుంటే సమ్మె చేస్తాం!

## ..జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ



(అనకాపల్లి.డిసెంబర్16, తరణం ప్రతినిధి) జిల్లాలో వివిద పంచాయితీలో పారిశుద్ధ్య పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్,కాంట్రాక్టు కార్మికులకు 2 నుంచి 8నెలలు వరుకు బకాయిపడ్డజీతాలు పెండింగులో ఉన్నాయి తక్షణమే చెల్లించకుంటే సమ్మె చేస్తాం అని ఆంధ్రప్రదేశ్ పంచాయితీ మరియు స్వచ్ఛ భారత్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లాప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ డిమాండ్ చేశారు,శనివారం నియోజకవర్గం లో వివిధ పంచాయతీ కార్మికులు తో సమావేశాలలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్ని మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉ చుతూ తమ ఆరోగ్యాలను పణంగా పెట్టి ప్రజారోగ్యం పరిరక్షణకు పాటుపడుతున్న కార్మి కులుకు ప్రభుత్వాలు మారినవారి జీవనస్థితిమారడంలేదన్నారు. రాష్ట్రంలో అధికారంలో వున్న ప్రభుత్వం,ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి స్వచ్ఛ భారత్ మిషన్ లోని కార్మికులకు వేతనాలు రూ.6 వేలు నుండి రూ.10 వేలకు పెంచుతున్నట్లు జీవో680 విడుదల చేసిన అమలుకు నోచుకోలేదన్నారు.కార్మికులు రాజకీయ వేదింపులు ఆపాలి. పంచాయితీ కార్మికులకు మున్సివల్ కార్మికులు మాదిరిగానే సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పులఅనుగుణంగా నమానవనికి సమాన వేతనం అములుచేయాలి ప్రతినెల 5వతేది లోపువేతనాలు చెల్లించి, భద్రతా సౌకర్యాలు, పనిముట్లు సకాలంలో అందించి గుర్తింపు కార్డులుఇచ్చి సంవత్సరానికి 3 జతలుబట్టలు ఇవ్వాలి, సామాజిక భద్రతా చట్టంలో భాగంగా కార్మి కులందిరికి పి.ఎఫ్,ఇ.యస్.ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వాయిబోయిన. శేఖర్ పంచాయితీ కార్మికులు చేవ్వేటి.నేస్తాలు,నాయుడు, కొండబాబు,అర్జున,మాణిక్యం, రామచంద్ర రావు,లక్ష్మణ రావు,రామ మోహన్ రావు, రామారావు,రమణ పాల్గొన్నారు.

# 7మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ...

## మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి



నెల్లూరు, డిసెంబర్16(తరణం బ్యూరో )డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకం కింద అనేక వ్యాధులను చేర్చి సమర్థవంతంగా వైద్య సేవలు అందిస్తున్నామని, ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని వ్యాధులకు కూడా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఉదారంగా ఆర్థిక సహాయం మంజూరు చేసి బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం నెల్లూరు నగరంలోని డైకస్ రోడ్డులో గల క్యాంపు కార్యాలయంలో సర్వేపల్లి నియోజకవర్గానికి చెందిన 7 మంది లబ్ధిదారులకు రూ. 8 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంత్రి అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేనివిధంగా విద్య, వైద్యం, వ్యవసాయానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, ప్రధానంగా వైద్య వ్యవస్థలో సరికొత్త సంస్కరణలకు శ్రీకారం చుట్టినట్లు మంత్రి చెప్పారు. ఆరోగ్యశ్రీ కింద అనేక వ్యాధులకు శస్త్ర చికిత్సలు అందిస్తున్నామని, ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని వ్యాధులకు వైద్యం చేయించుకుంటున్న కుటుంబాలు అప్పుల పాలై ఇబ్బందులు పడకుండా, ఆ కుటుంబాలకు ఉదారంగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు చెప్పారు.

# ఒక్క రూపాయి ఖర్చులేని సత్వర న్యాయ పరిష్కారం కోసం "పర్మనెంట్ లోక్ అదాలత్"

## పర్మనెంట్ లోక్ అదాలత్ చైర్మన్- స్వర్ణ ప్రసాద్






కడప,డిసెంబర్,16 :(తరణం ప్రతినిధి )ప్రతి ఒక్కరికి ప్రజా వినియోగిత సేవల చట్టాలపై అవగాహన ఉండాలని, ఎంతో ప్రయోజనం ఉంటుందని, పర్మినెంట్ లోక్ అదాలత్ అందించే తీర్పు భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పుతో సమానమని, పర్మినెంట్ లోక్ అదాలత్ (పిఎల్ఏ) ద్వారా ఫిర్యాదుదారులు ఎలాంటి కోర్టు ఖర్చులు లేకుండా సత్వర న్యాయ పరిష్కారం అందిస్తారని పర్మనెంట్ లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం స్థానిక రిమ్స్ మెడికల్ కళాశాల సెమినార్ హాల్ నందు "శాశ్విత లోక్ అదాలత్" ఆధ్వర్యంలో పర్మనెంట్ లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్ అధ్యక్షతన ప్రజా వినియోగిత సేవా రంగాల్లో న్యాయ సేవలపై రిమ్స్ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్లు, స్టాఫ్, సిబ్బంది, స్టూడెంట్స్ కు అవగాహన కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో పర్మనెంట్ లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్ మాట్లాడుతూ "పర్మనెంట్ లోక్ అదాలత్" అనే వ్యవస్థ ఇద్దరు వ్యక్తుల (పార్టీస్ ) మధ్య వివాదం (ఏ ఇతర కోర్టులో పెండింగ్ లేని) కలిగివున్న వారందరికి ఎలాంటి కోర్టు ఖర్చులు లేకుండా సత్వర న్యాయ పరిష్కారం అందించే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేశారన్నారు. కడప జిల్లా కోర్టు ఆవరణంలో ఉన్న ఈ వ్యవస్థ రాష్ట్ర హైకోర్టు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక చట్టమునకు లోబడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రభుత్వంచే ఏర్పాటు చేశారన్నారు. ఈ పర్మినెంట్ లోక్ అదాలత్ అందించే తీర్పు భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పుతో సమానమన్నారు. ఈ తీర్పుకు ఎలాంటి అప్పీలు లేదని, దీని ద్వారా 10 రకాలైన ప్రజా ప్రయోజిత సేవా (పబ్లిక్ యూటీలిటీ సర్వీసెస్ ) రంగాలకు సంబంధించిన సేవలలో ఎలాంటి అవాంతరాలు, లోపాల వలన జరిగే నష్టాలకు సంబంధించి త్వరితగతిన న్యాయ పరిష్కారం పొందవచ్చన్నారు. ప్రజా ప్రాయోజిత సేవల్లో లోపం, పరిహారం కోసం దావా, సొమ్ము వసూలు, పర్మనెంట్ లోక్ అదాలత్ యొక్క నినాదము, ప్రజా ప్రయోజిత సేవలలో లోపాలతో కలుగు నష్టాలపై వచ్చే ఫిర్యాదులకు సంబందిత ప్రజా ప్రాయోజిత శాఖల అధికారులు ఎలా స్పందించాలి ? జాతీయ లోక్ అదాలత్ కు పర్మినెంట్ లోక్ అదాలత్ కు గల వ్యత్యాసం తదితర అనేక అంశాలపై అవగాహన కల్పించారు. సాధారణ లోక్ ఆధాలత్ లో ఇప్పటికే ఎన్నో కేసులను పరిష్కారం చేశామన్నారు. అయితే లోక్ ఆధాలత్ లో పరిష్కారం కాని మరిన్ని సమస్యలను ఈ పర్మినెంట్ లోక్ ఆధాలత్ లో పరిష్కరించుకోవచ్చన్నారు. మరిన్ని పూర్తి వివరాలకు జిల్లా కోర్టు ఆవరణలోని పర్మనెంట్ లోక్ అదాలత్ కార్యాలయంలో సంప్రదించవచ్చని లేదా సెల్ నెంబర్లు : 8639684279, 9963731698 లకు కాల్ చేసి చట్టముపై సరైన అవగాహన పొందవచ్చని తెలియజేశారు.పర్మినెంట్ లోక్ అదాలత్ ద్వారా పరిష్కారం కాదగిన ప్రజా ప్రయోజిత సేవల వివరాలు.1. రవాణా సేవలు: రోడ్డు, రైల్వే మరియు విమాన సేవలకు సంబంధించి ప్రయాణీకులు తరలింపు, సరుకుల రవాణా సేవలు.2. పోస్టల్, టెలిగ్రామ్ మరియు టెలిఫోన్ సేవలు. 3. పవరు, విద్యుత్ (ఎలక్ట్రిసిటీ) మరియు నీటి సరఫరా సేవలు.4. మునిసిపాలిటి, గ్రామ పంచాయతీల సేవలకు సంబంధించి మురుగునీటి కాల్వల నిర్వహణ, ప్రజా సౌకర్యముల ఏర్పాటు లాంటి సేవలు.5. ప్రజా ఆరోగ్యం మరియు వైద్య చికిత్సా కేంద్రములకు సంబంధించి ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్స్ సేలు. 6. భీమా రంగానికి సంబంధించి... జీవిత భీమా మరియు సాధారణ భీమాలు ప్రభుత్వ మరియు ప్రవేట్ రంగాలలో జీవిత భీమా, వాహన భీమా, పంటల భీమా, గృహ భీమా మొదలుగు సేవలు7. బ్యాంకింగ్, ఇతర ఆర్థిక సంస్థల సేవలు.8. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సేవలు.9. విద్య, విద్యాసంస్థలకు సంబంధించి.. ప్రభుత్వ మరియు ప్రవేట్ విద్యా సంస్థల సేవలు.10. స్థిరాస్తి వ్యాపారము (రియల్ ఎస్టేట్): ప్లాట్స్, గృహ నిర్మాణ సేవలు.ఈ కార్యక్రమంలో రిమ్స్ మెడికల్ కళాశాల పిన్సిపాల్ డాక్టర్ సురేఖ, వైస్ ప్రిన్సిపాల్ విజయ భాస్కర్, ప్రొఫెస్సార్స్, లెక్చరర్లు, మెడికల్ స్టూడెంట్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్ర అప్కాబ్ చైర్మన్ ఝూన్సీ రాణి ని కలిసిన సహకార సంఘం చైర్మన్లు




బ్రహ్మంగారి మఠం, డిసెంబర్ 16(తరణం విలేఖరి) కడపలో రాష్ట్ర ఆప్కాబ్ చైర్మన్ ఝూన్సీరాణి తో బ్రహ్మంగారి మఠం, బి.కోడూరు సహకారసంఘం చైర్మన్లు నేలటూరి సుబ్బారెడ్డి, ప్రభాకర్ రెడ్డి లు సమావేశమై బ్రహ్మంగారి మఠం మరియు బి.కోడూరు సహకార బ్యాంకుల్లో డ్వాక్రా మహిళలకు రుణాలు మరియు గోల్డ్ భద్రపరుచుటకు రూములు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. స్పందించిన చైర్మన్ త్వరలో అనుమతులు ఇస్తామన్నారు.

17.12_Thur-Tharanam 1-8.qxd 12/16/2023 8:02 PM Page 4



# వైకాపా క్రైస్తవ అనుబంధ విభాగం అన్నమయ్య జిల్లా అధ్యక్షులుగా బోనాసి జాన్ బాబు.



మదనపల్లె డిసెంబర్ 16, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :వైయస్సార్సిపి క్రైస్తవ అనుబంధ విభాగం అన్నమయ్య జిల్లా అధ్యక్షులుగా మదనపల్లె పట్టణానికి చెందిన బోనాసి జాన్ బాబు నియమితు లయ్యారు. వైకాపా కేంద్ర కార్యాలయం, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం 35 మంది సభ్యులతో క్రిస్టియన్ మైనారిటీ అనుబంధ విభాగం అన్నమయ్య జిల్లా నూతన కార్యవర్గాన్ని ప్రకటించింది. వైయస్సార్సిపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి సామాన్య కార్యకర్తగా, గడపగడప మన ప్రభుత్వం, ఇతర పార్టీ కార్యక్రమాల్లో జాన్ బాబు చురుకుగా పాల్గొని ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆయన సమర్ధతను గుర్తించి పార్టీ ఈ పదవిని అప్పగించింది. ఈ సందర్భంగా జాన్ బాబు మాట్లాడుతూ తన సేవలను గుర్తించి క్రైస్తవ అనుబంధ విభాగం అన్నమయ్య జిల్లా అధ్యక్షులుగా అవకాశం ఇవ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇందుకు పార్టీ అధిష్టానానికి, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదములు తెలియజేసుకుంటున్నానన్నారు. జిల్లాలో క్రైస్తవ అనుబంధ విభాగాలను బలోపేతం చేసి పార్టీ విజయానికి కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# దివ్యాంగులు,వితంతువులు, వృద్ధుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు.

**1203మంది దివ్యాంగులకు వివిధ రకాల ఉపకరణాల పంపిణీ. కమలాపురం శాసనసభ్యులు పోచిమ రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి**




కమలాపురం, డిసెంబర్ 16(తరణం విలేకరి).కడప జిల్లా కమలాపురం పట్టణంలోని శనివారం నాడు స్థానిక గురుకుల పాఠశాల ఆవరణంలో అలిమ్ కో కంపెనీ సహకారంతో 1203 మంది దివ్యాంగులకు ఒక కోటి పది లక్షల రూపాయల నిధులతో వివిధ రకాల ఉపకరణాలను వికలాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణ కిషోర్ ఆధ్వర్యంలో సామాజిక అధికారిత శివిర్ కార్యక్రమాన్ని శనివారంనిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలు గా స్థానిక కమలాపురం శాసనసభ్యులు రవీంద్రనాథ్ రెడ్డి అదే విధంగా ఉద్యానవన శాఖ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు సాంబటూరు ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమలాపురం శాసనసభ్యులు రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగులకు ఆత్మస్థైర్యం మనోధైర్యం నింపే దిశగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని రానున్న కాలంలో వారి అభ్యున్నతకు మరింత పాటు పడుతుందని ఆయన తెలిపారు అదేవిధంగా వికలాంగుల కోసం12 రకాల పరికరాలను భారత్ ప్రభుత్వం సహకారంతో కడప పార్లమెంట్ సభ్యుడు వైయస్ అవినాష్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో 1203 మందికి వివిధ రకాల ఉపకరణాలను పంపిణీ చేశారు ఎంపీ అవినాష్ రెడ్డి సహకారంతో 90 లక్షల రూపాయలు ఎంపీ లార్డ్స్ నిధులు తోటి భారతదేశ చరిత్రలోనే గతంలో ఎప్పుడూ లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కడప జిల్లాలో దివ్యాంగుల ముఖాలలో చిరునవ్వే ప్రాధాన దేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఈ సందర్భంగా వారు అన్నారు .అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు వితంతువులకు వృద్ధులకు క్రమం తప్పకుండా ప్రతి నెల ఒకటో తేదీనే పింఛన్లు ఇచ్చే కార్యక్రమం జరుగుతుందని వారి ముఖాలలో చిరునవ్వే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని అందుకు ప్రతి ఒక్కరు రాష్ట్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి గారిని ఆశీర్వదించాలని దివ్యాంగుల ఉద్దేశించి ఆయన కోరారు. ఈ



కార్యక్రమంలో ఉద్యానవన శాఖ ప్రభుత్వ సలహాదారుడు సంబటూరు ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎప్పుడు లేని విధంగా ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల అభ్యున్నతి కోసం కోట్ల రూపాయల నిధులు వెచ్చించి అవసరమైన ఉపకరణాలు ఇవ్వడం మంచి శుభ పరిణామం అని దివ్యాంగులని సమాజంలో ప్రతి ఒక్కరు సమానమైన భావంతోటి మానవత్వం తోటి ప్రవర్తించాలని ఆయన కోరారు. జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి మరియు స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, కమలాపురం నియోజకవర్గ ప్రత్యేక అధికారి యదుభూషణ్ రెడ్డి మాట్లాడుతూ గతంలో కొద్దిమందికే ఉపకరణాలు ఇచ్చేవారని ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం వేలాదిమంది దివ్యాంగులకు ఇలాంటి ఉపకారణాలు ఇవ్వడం ఇది ఒక చరిత్రని వీటిని సద్వినియోగం చేసుకావాలని దివ్యాంగులును ఉద్దేశించి వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల ఎంపీపీ భారతి, జడ్పిటిసి సభ్యులు రాజశేఖర్ రెడ్డి, స్థానిక మండల కన్వీనర్ ఉత్తమా రెడ్డి, స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్పర్సన్ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్ పర్సన్ అదేవిధంగా నియోజకవర్గ స్థాయి మండల ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు, తదితరులు పాల్గొన్నారు.



# శాస్త్రీయ విజ్ఞానం ద్వారానే సమాజ అభివృద్ధి

**-డిప్యూటి డి ఇ ఓ రాజగోపాల్ రెడ్డి.**



కడప, చిన్న చౌక్, డిసెంబరు-16-(తరణం విలేఖరి)-శాస్త్రీయ విజ్ఞానంద్వారానే సమాజ అభివృద్ధి జరుగుతుందని కడప డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి రాజగోపాల్ రెడ్డి సూచించారు. శనివారం కడపనగరంలోని జిల్లాపరిషత్ బాలికల ఉన్నతపాఠశాల జయనగర్ కాలనీనందు కడపమండల విద్యాశాఖ అధికారులు పాలెం నారాయణ, ఇర్షాద్ అహ్మద్ ల ఆధ్వర్యంలో మండల స్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగావిచ్చేసిన రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండి విజ్ఞానంపైన అవగాహన పెంచుకొని, చిన్న చిన్న ప్రాజెక్టులు చేయడంద్వారానే జీవితంలో అత్యున్నత స్థానానికి చేరుకుంటారని సూచించారు. జిల్లా సైన్సు ఆఫీసర్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ 19న జిల్లాస్థాయితోపాటు రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కూడా కడపలో నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారులు పాలెంనారాయన, ఇర్షాద్ అహమ్మద్ లు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యవతి విద్యార్థుల నుద్దేశించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని సైన్సు ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ చాటిన మదనపల్లె విద్యార్థిని.

**అభినందించిన ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి.**

మదనపల్లె డిసెంబర్ 16, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో అన్నమయ్య జిల్లా, మదనపల్లె పట్టణం స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ సీఈసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఏ.మల్లీశ్వరి ప్రతిభ కనబరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి షాట్ పుట్,త్రో బాల్,100 మీటర్ల పరుగు పందెంలో సత్తాచాటి తృతీయ బహుమతిని కైవసం చేసుకుందన్నారు. విద్యార్థునులలోని క్రీడా సామర్థ్యాలను గుర్తించి వారిని రాష్ట్రస్థాయిలో రాణించడానికి పిడి మురళీధర్ రెడ్డి ఎంతో కృషి చేశారని కొనియాడారు. కళాశాలలో విద్యార్థును లకు విద్యతోపాటు వారిలోని క్రీడ నైపుణ్యాలను వెలికి తీయడమే తమ లక్ష్యమన్నారు. ఇందుకోసం క్రీడా సామాగ్రిని అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. వచ్చే ఏడాది మరిన్ని క్రీడల్లో విద్యార్థినిలు రాష్ట్రస్థాయిలో రాణిస్తారని ఆయన ధీమా చేశారు. ఇందులో భాగంగా ప్రతిభ కబరిచిన విద్యార్థినిని అభినందించి ప్రశంసా పత్రం అందజేయడం జరిగిందన్నారు. కాగా రాష్ట్రస్థాయి




క్రీడల్లో రాణించిన విద్యార్థిని మల్లీశ్వరిని పిడి మురళీధర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సేగు రెడ్డెప్ప రెడ్డి,ఇతర అధ్యాపకులు మరియు తోటి విద్యార్థులు అభినందించారు.

# శ్రీ సాయి హైస్కూల్ కు ను బెస్టుస్కూల్ ఎక్సలెన్సు అవార్డు.



సిద్ధవటం డిసెంబర్ 16(తరణం విలేఖరి) బ్రెయిన్ ఫీడ్ అనే సంస్థ వారు అందిస్తున్న ప్రతిష్టాత్మక బెస్ట్ స్కూల్ ఎక్సలెన్సు అవార్డ్ కు శ్రీ సాయి విద్యాసంస్థ ఎంపికచేయబడింది. ఈ సందర్భంగా స్కూల్ కరెస్పాండెంట్ పోలు వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ మొత్తం దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రవేటు విద్యాసంస్థలలో బెస్ట్ అకడమిక్ స్టాండర్డ్స్ కలిగిన స్కూల్స్ ను మాత్రమే ఈ అవార్డ్ కు ఎంపిక చేస్తారని, అలాంటి అవార్డ్ కు మన రాష్టం లో ఉన్న 60 విద్యాసంస్థలు ఎంపిక ఇయ్యాయని అందులో మా విద్యాసంస్థ ఎంపికకావడం ఈ అవార్డు ను డిసెంబరు15, శుక్రవారం హైటెక్ సిటీ ఐన హైదరాబాదు నందు బ్రెయిన్ ఫీడ్ సంస్థ అధినేతలు చేతులమీదుగా నేను మరియు స్కూల్ హెచ్ఎం రేవతిదేవి ఇరువురం అందుకోవడం చాలా సంతోషకరమని అన్నారు తెలియచేశారు. స్కూల్ హెచ్ఎం రేవతిదేవి మాట్లాడుతూ మా విద్యాసంస్థలో చదివిన పిల్లలందరూ గొప్పగొప్ప స్థానాలలో ఉన్నారని , బెస్ట్ ఆకాడమిక్ ప్లానింగ్ కలిగి ప్రతి విద్యార్థి విద్యలో మంచి స్టాండర్డ్ పెంచడమే మా విద్యాసంస్థ ముఖ్యలక్షమని , ఇంతటి గొప్ప అవకాశాన్ని మండల ప్రజలు ఉపయోగించుకోవాలని తెలియచేశారు. అలాగే

ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

# అంగన్వాడీల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తి విఫలం

**ఐదవ రోజు అంగన్వాడీల సమ్మెకు సంఘీభావం తెలిపిన టిడిపి నాయకులు మేడా విజయ శేఖర్ రెడ్డి(మేడా బాబు)**



రాజంపేట.డిసెంబర్.16 (తరణం ప్రతినిధి)అంగన్వాడీల కార్యకర్తల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని, అంగన్వాడీలను వేధింపులకు గురి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి మహిళల ఉసురు తగులుతుందని టిడిపి నాయకులు మేడా విజయ శేఖర్ రెడ్డి (మేడా బాబు) అన్నారు. డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న అంగన్వాడీల సమ్మె 5వ రోజు కార్యక్రమంలో భాగంగా శనివారం సిడిపిఓ కార్యాలయం వద్ద అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు కండ్లకు గంతలు కట్టుకుని వినూత్నంగా నిరసన చేపట్టారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలి రవికుమార్



ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ నిరసన కార్యక్రమానికి టిడిపి నాయకులు మేడా విజయ శేఖర్ రెడ్డి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మహేష్, ఏరియా కార్యదర్శి శివరామకృష్ణదేవరా, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్మెస్ రాయుడు నిరసనలు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మేడా విజయ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ%శీ% అవలంబిస్తున్న మొండి వైఖరిపై దుయ్యబట్టారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నటువంటి అంగన్వాడి కార్యకర్తలు హెల్పర్లకు దీర్ఘకాలికంగా ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారన్నారు. అంగన్వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న బెదిరింపు చర్యలు దుర్మార్గమని అన్నారు. అంగన్వాడీ కార్యకర్తలకు హెల్పర్లకు అక్కా చెల్లెళ్లకు ఏ కష్టం వచ్చినా తోడుగా ఉంటానని తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలకు కనీస వేతనం రాష్ట్ర ప్రభుత్వం 26,000 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. న్యాయపరంగా పరిష్కరించాల్సిన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 26,000 తో పాటు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలని ,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అన్నారు. అంగన్వాడీలకు న్యాయం జరిగే వరకూ టిడిపి వారికి అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చీనేపల్లి హరీష్ కుమార్, సాతుపల్లి వెంకీ, రమేష్, ఆలీ, జగన్, ఎల్లంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మండ్యం నాగరాజు, అంగన్వాడీ కార్యకర్తలు సరస్వతమ్మ, శివరంజని, విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

17.12_Thur-Tharanam 1-8.qxd 12/16/2023 8:02 PM Page 5



# మాజీ డీఎస్పీ నళినికి అదే ఉద్యోగం ఎందుకు ఇవ్వొద్దు

## సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, డిసెంబర్ 15 :: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యోగానికి రాజీనామా చేసిన డీఎస్పీ నళినికి పోలీస్ శాఖలో అదే ఉద్యోగాన్ని ఇవ్వడానికి ఇబ్బంది ఎమిటని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అడిగారు. నళినికి ఉద్యోగం చేయాలని ఆసక్తి వుంటే వెంటనే ఉద్యోగంలోకి తీసుకోవాలని సీ.ఎస్, డీజీపీ లను ఆదేశించారు. పోలీస్ శాఖలో మార్గదర్శకాలకు సంబంధించి అవరోధాలేమైనా వుంటే అదే హోదాలో ఇతర శాఖలో

ఉద్యోగాన్ని ఇవ్వాలని సూచించారు. సచివాలయంలో శుక్రవారం పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డు, పోలీస్ శాఖలో నియామకాలమీద సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఉద్యోగాలకు రాజీనామా చేసి ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయినా చాలా మంది తిరిగి ఉద్యోగాల్లో చేరిన విషయాన్ని సిఎం గుర్తు చేశారు. ఇదే నియమం పవిత్రమైన తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉన్నత ఉద్యోగాన్ని త్యజించిన నళినికి మాత్రం తిరిగి ఉద్యోగం ఇవ్వడంలో అభ్యంతరాలు ఎందుకుండాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం రాజీనామా చేసిన నాయకులకు పదవులు వచ్చినప్పుడు, నళినికి ఎందుకు అన్యాయం జరగాలని అన్నారు. తిరిగి ఉద్యోగంలో చేరడానికి నళిని సుముఖంగా ఉంటే, వెంటనే ఆమెకు ఉద్యోగం కల్పించడానికి చర్యలు తీసుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# మాల సంఘం ప్లాట్ అక్రమ రిజిస్ట్రేషన్

## కమిషనర్ కు విడిసి ఫిర్యాదు





ఖానాపూర్ డిసెంబర్ 16(తరణం బ్యూరో) ఖానాపూర్ పట్టణంలోని ఇంద్ర నగర్ కాలనీకి చెందిన మాల కులస్తులు సంఘానికి చెందిన ప్లాట్ ను అక్రమంగా ఇతరులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఆరోపించారు ఈ మేరకు ఖానాపూర్ వీడిసి సంఘ0 మాల కుల సంఘ సభ్యులు కలిసి స్థానిక మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి కి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు గత 30 సంవత్సరాల క్రితం ఖానాపూర్ గ్రామపంచాయతీగా ఉన్నప్పుడు తమకు కొంత స్థలం కేటాయించారని, దాన్లో కొన్ని ఎండ్లు బంజరు దొడ్డుగా వాడుకున్నామని మాల సంఘ నాయకులు తెలిపారు కాల క్రమేణా దాన్ని ప్లాట్ గా మార్చి పంచాయితీ సెక్రటరీ కేటాయించారని అన్నారు అయితే దీన్ని ఒక వ్యక్తి అక్రమ పేపర్లు సృష్టించి రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఆరోపించారు దీనికి సంబంధించిన రిజిస్ట్రేషన్ నెంబర్ 16 34 /2023 తేదీ 23 ఆగస్టు 2023లో ఇంటి నెంబర్ 7-45 /1/1/%ఖ%/ పెర రిజిస్ట్రేషన్ జరిగిందని వివరించారు దీనికి స్పందించిన కమిషనర్ పూర్తి విచారణ జరిపించి న్యాయపరంగా విచారించి అక్రమ రిజిస్ట్రేషన్ ఆయితే వ్యక్తిపై చట్టపర చర్యలు తీసుకొని సంఘానికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సతీష్ రావు దేశ్పాండే ఉపాధ్యక్షులు మైలారపు గంగాధర్ అల్లాడి వెంకటేశ్వర్లు జన్నారం శంకర్ పరిమి సురేష్ కుంటాల గంగన్న నేతకాని శ్యాం కుమార్ రాచమల్ల రాజశేఖర్ తో పాటు మాల సంఘం అధ్యక్షులు ధ్యవతి ఎర్రన్న బుట్టి రాజన్న మేస సతీష్ ధ్యవతి గంగాధర్ రాజేందర్ అభిషేక్ శిరీష్ వెంకన్న స్వామి బర్రన్న ద్యావతి చెక్కు తదితరులు పాల్గొన్నారు

# నేటి నుండి ధనుర్మాస పూజలు ప్రారంభం





ఖానాపూర్ డిసెంబర్ 16(తరణం బ్యూరో)ప్రతి ఏటా జరిగే గోదాదేవి(ఆండాళ్) చేసి తరింపజేసిన ధనుర్మాస ఉదయ పూజలు నేటి నుండి ప్రారంభం కానున్నాయి ఈ మేరకు నిర్మల్ జిల్లాలోని అన్ని వైష్ణవాలయాల్లో పూజలకు సిద్ధం చేశారు ఉదయం నాలుగు గంటల నుండి 6:00 లోపు జరిగే పూజలు ఆండాళ్ గోదాదేవి ఆచరించిన నెలరోజుల ధనుర్మాస పూజగా ఆచరిస్తారు భక్తురాలిగా భగవంతుని స్మరించి ఆరాధించి ఆయననే వివాహం చేసుకొని అంతర్లీనమైన గోదా చరిత్ర ఆమె పఠించిన30 పాశురాలను పద్యాలను రోజు ఒకటిగా పఠిస్తూ, పఠింపజేస్తూ భక్తులకు ఆమె భగవంతుని ప్రసన్నం చేసుకున్న విధానాన్ని ఆయా ఆలయాల్లో వేద పండితులు అర్చకులు బోధిస్తారు ఈ ప్రత్యేక పూజలు గోదా అష్టోత్తరాలు శ్రీకృష్ణ అష్టోత్తరాలు తో పాటు గోవిందా నామాలు ఆయా దేవాలయంలో గల గోదాదేవి ఆండాళ్ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు సూర్యోదయం ముందు లేచి సూర్యుడు ఉదయించే లోపే పూజలు చేసి తీర్థప్రసాదాల్ని ఆలయాల్లో అందజేస్తారు ఈ సందర్భంగా విష్ణు సహస్రనామాలు గోవింద నామాలు లతోపాటు ఆమె పట్టించిన ఒక్కో పాశురం అర్థాలను వివరిస్తారు ఈ సందర్భంగా ఖానాపూర్ పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర దేవస్థానంలో వేద పండితులు చక్రపాణి వాసుదేవా చార్యులు ఆలయ పండితులు డాక్టర్ చక్రపాణి నరసింహమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించగా వందలాదిమంది మహిళా భక్తులతో పాటు స్త్రీ పురుష వయోభేదం లేకుండా భక్తులు ఆలయాన్ని సందర్శించి పునీతులు అవుతారు ఈ సందర్భంగా ఈ మాసంలో ప్రత్యేకంగా ధనుర్మాస దీక్ష వెంకటేశ్వర స్వామి దీక్షగా భక్తులు పాటించి 30 రోజులపాటు భక్తులతో ఆండాళ్ దేవిని స్మరిస్తూ ఆమెలా పునీతులు అవ్వాలని కోరుకుంటారు నిర్మల్ జిల్లాలోని పోన్కల్ ఖానాపూర్ కడెం తదితర ప్రాంతాల్లో ఈ దీక్షల్ని తీసుకుంటారు దీక్షాపరులు ఒకే పూట భోజనం చేసి భక్తుశ్రద్ధలతో భగవాన్ నామ స్మరణ చేస్తారు వాణి విద్యానికేతన్ లో ప్రత్యేక పూజలు ధనుర్మాస సందర్భంగా ప్రత్యేక%శీ%గా చిన్న జీయర్ స్వామి శిష్యులు వికాస తరంగిణి నిర్వాహకులు వొద్దిపర్తి వెంకటరమణాచార్యులు వాణి విద్య నికేతన్ పాఠశాలలో పూజలు నిర్వహిస్తారు ఈ సందర్భంగా ప్రతిరోజు విష్ణు సహస్రనామ పారాయణం ధనుర్మాసం లోభాగంగా గోదా కళ్యాణం ఘనంగా నిర్వహిస్తారు విద్యానగర్ ప్రాంతంలో జరిగే ఈ ప్రత్యేక పూజకు పలువురు భక్తులు పాల్గొంటారు శనివారం అర్ధరాత్రి నుండి ధనుర్మాసం ప్రారంభమవుతున్నందున అదే రోజు ప్రారంభించి తిరిగి ఆదివారం నుండి 30 రోజులపాటు పూజలని వికాస తరంగిణి ఆధ్వర్యంలో పూజారి వొద్దిపర్తి వెంకటరమనా చారి నిర్వహించడం ఆనాయితీగా జరగుతుంది

# అసెంబ్లీ లోసీఎం రేవంత్ రెడ్డి నోట ఖానాపూర్ పేదఎమ్మెల్యే బొజ్జు పటేల్ ప్రస్థావన





ఖానాపూర్ డిసెంబర్ 15(తరణం బ్యూరో) తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఇందిరమ్మ ఇంట్లో నివాసం ఉంటూ గెలిచిన నిర్మల్ జిల్లా ఖానాపూర్ ఎమ్మెల్యే ఆదివాసి పేద బిడ్డ బొజ్జు పటేల్ ప్రస్తావన సీఎం రేవంత్ రెడ్డి నోట శనివారం వినిపించారు అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగ%శీ% ఆమోదానికి నికి సంబంధించిన సమావేశంలో జరిగిన చర్చలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాష్ట్రం తెస్తామనిఅన్నారు ఇ%శీ%దుకు నిదర్శనం ప్రజాస్వామ్యంగా ఇందిరమ్మ ఇంట్లో నివాసం ఉంటూ గెలిచిన గిరిజన ఆదివాసి పేద బిడ్డ వేడుమ బొజ్జు పటేల్ లని ఉదారణ ఇచ్చారు ఖానాపూర్ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులలో బిజెపి అభ్యర్థి రాథోడ్ రమేష్ అనుభవ శాలి ఆర్తికంగ గల వ్యక్తీ గా, బి అర్ ఎస్ అభ్యర్థి కేటీఆర్ మిత్రులుగాను, జాన్సన్ నాయక్ అత్యంత దబ్బు పలుకుబడి ఉన్న వ్యక్తుల్లో నిరుపేదగా గెలిచిన ఖానాపూర్ నియోజకవర్గం లోని ఉట్నూరు మండలానికి చెందిన ఆదివాసి పేద బిడ్డ బొజ్జు గెలిచారు వాళ్ళ తల్లిదండ్రులు ఇప్పటివరకు ఉపాధి హామీ కూలీల పని చేసిన ఉదాహరణలు ఉన్నాయి అదే వరుసలో ప్రస్తుత ఎమ్మెల్యే బొజ్జు పటేల్ తాను కూడా ఉపాధి హామీ కూలిగా పనిచేశానని ఇటీవల జరిగిన కడెం మండల పరిషత్ సమావేశంలో ప్రస్తావించారు పేదల కష్టాలు తెలిసిన వ్యక్తిగా పేద కులిలకు అన్యాయం జరగవద్దని ఆ సభలో అధికారుల్ని కోరడం జరిగింది ఈరోజు జరిగిన తెలంగాణ అసెంబ్లీలో సైతం ఖానాపూర్ ఎమ్మెల్యే ప్రస్తావన రావడంతో తెలంగాణ రాష్ట్రంలోనే ఏకైక పేద ఎమ్మెల్యేగా గెలిచిన బోజ్జు పటేల్ పేరు మార్మోగింది అని ఖానాపూర్ నియోజకవర్గ ప్రజలు వ్యాఖ్యానిస్తూ ప్రశంసించారు

# జిల్లాస్థాయికి ఎంపికైన విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన

ఒంటిమిట్ట డిసెంబర్ 16 తరణం విలేఖరి ఒంటిమిట్ట మండలం పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శనివారం మండల స్థాయి విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనను నిర్వహించడం జరిగిందని ఒంటిమిట్ట మండలపు అదనపు మండల విద్యాశాఖ అధికారి డి ప్రభాకర్ అన్నారు. మండల పరిధిలోని అన్ని పాఠశాలలను కు చెందిన ఉపాధ్యాయులు తమ విద్యార్థులతో అద్భుతంగా విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలను నిర్వహించారని అన్నారు. వారు మాట్లాడుతూ ఇలాంటి ప్రదర్శనలో విద్యార్థులు పాల్గొనడం వల్ల మేధాశక్తి పెంపందుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు విజ్ఞాన శాస్త్రం పట్ల తమ అభిరుచిని పెంపొందించుకోవాలని, ప్రతి ఒక్కరి నిత్యజీవితంలో విజ్ఞాన శాస్త్రము ఉపయోగపడుతుందని అన్నారు. జిల్లా పరిషత్

ఉన్నత పాఠశాల మంటపం పలికి చెందిన సైన్స్ ఉపాధ్యాయుడు రామచంద్రుడు ఆధ్వర్యంలో నిర్వహించిన విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన కడప జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగిందని ఆయన తెలిపారు. సైన్స్ ఉపాధ్యాయుడు రామచంద్రుడు మాట్లాడుతూ తమ విద్యార్థులు కష్టపడి విజ్ఞాన ప్రదర్శనలను ఏర్పాటు చేశారని, అది జిల్లా స్థాయికి ఎంపీక కావడం తమకెంతో గర్వకారణంగా ఉందని అన్నారు. విద్యార్థులు ప్రైజుల కోసం కాకుండా తమ పరిజ్ఞానాన్ని పెంపొందించడం కోసం ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొనాలని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు సైన్స్ పరిజ్ఞానం పట్ల ఆసక్తిని పెంపొందించే విధంగా అను నిత్యం పాఠశాలలో కృత్యాలను చేయించడం వల్ల తమ ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి అనువుగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఒంటిమిట్ట ప్రధానోపాధ్యాయురాలు వెంకట లక్ష్మమ్మ ,మండల పరిధిలోని అన్ని పాఠశాలల విద్యార్థులు, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ధర్నా చౌక్ పై ఆంక్షలు ఎత్తివేయడం హర్ష నియం

## టి జే ఎస్ అధ్యక్షులు తిలక్ రావు



ఖానాపూర్ డిసెంబర్ 16(తరణం బ్యూరో) ధర్నా చౌక్ ఎత్తు వేయడం ప్రజాస్వామ్యానికి ఆహ్వానించడమేనని నిర్మల్ జిల్లా తెలంగాణ జన సమితి అధ్యక్షులు కడపత్రి తిలక్ రావ్ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్రానికి శుభసూచకం, తెలంగాణ ప్రభుత్వం రెండవసారి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ధర్నా చౌక్ పై ఆంక్షలు ఎత్తివేయడం ,తెలంగాణ ఏర్పడ్డ తర్వాత గత బిఆర్ఎస్ ప్రభుత్వం పలు రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు ఉద్యోగ సంఘాలు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో విసిగి చెందిన రాష్ట్రం నడిబొడ్డున శాంతియుతంగా ధర్నా చేద్దాం అనుకున్నా తొమ్మిదేళ్లుగా ఆంక్షలు పెట్టింది నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధర్నా చౌక్ పై ఆంక్షలు ఎత్తేయడం ప్రజా సంఘాలు అందరి విజయంగా భావిస్తున్నాం 9 ఏళ్లుగా అనేక రకాలుగా ఆ ధర్నా చౌక్ పరిసర ప్రాంతాల్లో తొమ్మిది ఏళ్లుగా 30 యాక్ట్ 144 సెక్షన్ అనేక నిర్బంధాలు విధించినప్పటికీ కోర్టు ద్వారా అనుమతి తీసుకొని గత ప్రభుత్వంలో ధర్నా చేయడం జరిగింది. ఈరోజు తెలంగాణ ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం చాలా అభినందనీయం అని తెలంగాణ జన సమితి పార్టీ నిర్మల్ జిల్లా తరుపున హర్షం వ్యక్తం చేశారు

# బూత్ కమిటీ సభ్యుల సమీక్ష సమావేశంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

## శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, జగదీష్ గౌడ్



శేరిలింగంపల్లి, డిసెంబర్ 16 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియపూర్ డివిజన్ పరిధిలో మియపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బూత్ కమిటీ సభ్యులతో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే వి.జగదీశ్వర్ గౌడ్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, శేరిలింగంపల్లి కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుడిలా పని చేసి రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, బూత్ స్థాయి నుంచే ప్రతిఒక్కరు కష్టపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇలియస్ షరీఫ్, నడిమిట్టి కృష్ణ, మియపూర్ డివిజన్ అధ్యక్షులు శ్రవణ్, సాంబశివరావు, అసిఫ్, నరేందర్ ముదిరాజ్, సమీర్, షరీఫ్, మహమ్మద్ ఖురషీద్, శేఖర్, కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కంప్యూటర్ కోర్సు పూర్తయిన వారికి సర్టిఫికెట్లు పంపిణీ

## -మై కంప్యూటర్ ఎడ్యుకేషన్ మేనేజింగ్ డైరెక్టర్ బూర సైదారావు గౌడ్ అపరమేధావి గుగ్గిళ్ళ దివ్యమూర్తి



ఖమ్మం డిసెంబర్ 16 (తరణం ప్రతినిధి) ఖమ్మంలోని మై కంప్యూటర్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్ లో కంప్యూటర్ నేర్చుకున్న వారికి కోర్సు పూర్తయిన వారికి సర్టిఫికెట్లు శనివారం నాడు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కొత్త కొత్తూరు గ్రామానికి చెందిన అపరమేధావి జ్ఞాపకశక్తిలో ప్రముఖులైన గుగ్గిళ్ళ దివ్యమూర్తి హాజరయ్యారు. గుగ్గిళ్ళ దివ్యమూర్తి మాట్లాడుతూ సర్టిఫికెట్లు తీసుకుంటున్నటువంటి విద్యార్థులు భవిష్యత్తులో ఎన్నో విజయాలను అధిరోహించాలని కొనియాడారు. అన్ని విషయాల్లో చైతన్యవంతులు కావాలని, జాగృతిపరులు కావాలని, విద్యావంతులుగా, ప్రతిభావంతులుగా తీర్చిదిద్దబడాలని అనేక విధాలుగా ఎదగాలని ఆకాంక్షించారు . కోర్సు పూర్తయిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు .ఆ తర్వాత గుగ్గిళ్ళ దివ్యమూర్తి ని అక్కడ యాజమాన్యం సన్మానించింది ఈ కార్యక్రమంలో మై కంప్యూటర్ ఎడ్యుకేషన్ మేనేజింగ్ డైరెక్టర్ బూర సైదారావు గౌడ్, మేనేజర్ సుమ, సునీల్ రెడ్డి, రంజిత్ కుమార్, వెంకట్, ప్రశాంత్, మహంత్, ఆదర్శ్, చ[illegible]కళ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# కిడ్నీ బాధితుడుకు రూ.60 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన ఎమ్మెల్యే

**వాసుపల్లి**



(విశాఖపట్నం.డిసెంబర్16, తరణం ప్రతినిధి) కిడ్నీ సమస్యతో బాధపడుతున్న జవ్వాది ప్రసాద్ కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శనివారం దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అందజేసి భరోసా కల్పించారు. ప్రజా దర్బార్ లో డాబాగార్డెన్స్ ప్రాంతానికి చెందిన బాధితులు కుటుంబ సభ్యులు వినతిపత్రం అందజేయగా స్పందించిన వాసుపల్లి తక్షణమే సీఎం క్యాంపు కార్యాలయానికి బట్వాడ్ చేశారు,ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించడమే కాకుండా, ఆసరా డబ్బులు రోగి అకౌంట్ లోకి నేరుగా పంపించడం జరుగుతుందన్నారు.ఆరోగ్యశ్రీలో లేని వాటికి ప్రైవేట్ ట్రీట్మెంట్ చేసుకున్న బిల్లులు తెస్తే సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తున్నామని తెలిపారు.

# చదువుకున్న వ్యక్తులు ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తే మార్పు తేవచ్చు

**-వప్పతొట్టిరమేష్ బాబు**

తిరుపతి డిసెంబర్ 16( తరణం ప్రతినిధి)దేశంలో , రాష్ట్రంలో రాజకీయం పరిస్థితిని గమనిస్తే, ఓట్లు వస్తాయి అంటే ప్రతి రాజకీయ నాయకుడు, పేద వర్గాల పైన ఎనలేని ప్రేమ, ఓట్లు అయిపోతానే ఏ ఒక్క రాజకీయ నాయకుడు పేదవారిని పట్టించుకునే పాపాన పోలేదు అని ఆంధ్ర ప్రదేశ్ ఏఐసీసీ హ్యూమన్ రైట్స్‌వర్కింగ్ ప్రెసిడెంట్ వప్పతొట్టిరమేష్ బాబు అన్నారు. ఈ దేశంలో దౌర్భాగ్యం ఏమిటంటే, ధన బలం ఉన్న వారికే రాజకీయ ఆదరణ లభిస్తుంది, పార్టీలు ఏదైనా ఇదే జరుగుతుంది, స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాల పైబడిన కూడా కనీస అవసరాలు పేదవాళ్లకుతీర్చలేని పరిస్థితుల్లో రాజకీయ పార్టీలు , ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత ప్రభుత్వం మంచి చెయ్యలేని పరిస్థితిలో మన ప్రజాస్వామ్యం పద్ధతులు ఉన్నాయి అని అన్నారు. ప్రజల ఓట్లతో ఏర్పడిన ప్రభుత్వాలు కాలయాపన చేయడం తప్ప ప్రజలు బ్రతుకుల్లో ఏం మార్పు తేలేదు అన్నారు . ఉచితాలు అని చెప్పి పేద వర్గాలని ఆకట్టుకోవడం తప్ప, పేదలకు ఒరిగిందేమీ లేదు అని బడుగు బలహీన వర్గాలు ఈ కోవకు వస్తాయి అని అన్నారు. దేశ జనాభా సంపద అంతా కొందరి చేతుల్లోనే ఉండడం ఈ దేశ ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యం అని అన్నారు. గొప్పగా చదువుకుని ఉన్నతమైన ఉద్యోగం చేసే వారు కూడా, రాజకీయ నాయకులకు ఒక బంతిలా మారడం తప్ప ఏం చేయలేకపోతున్నారు అని అన్నారు. రాజకీయ వ్యవస్థ కు అధికారులు కూడా ఎందుకు భయపడతారు అంటే, ఈరోజు ఉన్న నాయకుడే తర్వాత కూడా రాజకీయాలలో ఉంటాడు, రాజకీయాలలో చక్రం తిప్పుతాడు, వీలైతే పదిసార్లు కూడా ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రి, లేదా ఉన్నతమైన హోదాలో ఉంటాడు, ఒక కుటుంబానికి తప్ప, వారసత్వ రాజకీయం తప్ప, డబ్బున్న వాడికి తప్ప, కొత్తవారికి ఎక్కడ అవకాశాలు వస్తున్నాయి అని ప్రశ్నించారు. చదువుకున్న వాళ్లకు ఎక్కడ రాజకీయాలలో సేవ చేయుటకు అవకాశాలు వస్తున్నాయా! కొందరు ఎమ్మెల్యేలు చదువు రాని వారు, మరి కొంతమంది మంత్రులు ,చదవలేని వాళ్లు, సర్పంచులు, ఎంపీటీసీలు ,జడ్పీటీసీలు, మరి వీళ్ళ గురించి చెప్పనక్కర్లేదు,! ఈ పదవులు అన్నిటికీ బాస్ ! డబ్బున్న వాడు,! చదువు లేని, సమాజం పట్ల అవగాహన లేని వాళ్ళు నేటి తరం రాజకీయ నాయకుల వ్యవస్థ, అందుకే ఈ రాజకీయ వ్యవస్థ భ్రష్టు పట్టిన, తుప్పు పట్టిన ఇనుము లాగా నేటి రాజకీయాలు జరుగుతున్నాయి అనిచెప్పడం సిగ్గుగా ఉంది అని అన్నారు. వీటికి సమూలమైన మార్పు చదువుకున్న వ్యక్తులు రాజకీయాలలో క్రియాశీలక పాత్ర పోషిస్తే తప్ప, భావితరాల భవిష్యత్తు, పేద ప్రజల యొక్క



మార్పు తేవడానికి ఒక మంచి అవకాశం అవుతుంది అని ఒక ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిస్తే, రెండోసారి కూడా అతనికి, ఒకవేళ ఎమ్మెల్యే వయసు పైబడిన అతను కుటుంబంలో కొడుక్కి గానీ, కుమార్తె గాని, అతని బంధువర్గానికి తప్ప వేరే వాళ్లకు అవకాశం ఇవ్వకుండా రాజకీయాలు నడిపిస్తున్నారు. ఇప్పుడున్న పరిస్థితులలో ఇదే జరుగుతుంది, ఇంకెక్కడ మార్పు, ఇంకెక్కడ అభివృద్ధి, ఇంకెక్కడ సమానత్వం, ఇంకెక్కడ న్యాయం, మార్పు రావాలి, కుల దాహం, ధన దాహం పోవాలి, రాజకీయాలలోకి చదువుకున్నవాడు రావాలి, చదువు జ్ఞానాన్ని విజ్ఞానాన్ని పెంచుతుంది, ధనం, అజ్ఞానాన్ని, అహంకారాన్ని పెంచి పోషిస్తుంది, ప్రస్తుత రాజకీయాలలో ధన, అహంకారం విర్రవీగుతుంది సమాజం లో అందరూ బాగుండాలి అంటే? రాజకీయ సమానత్వం వ్యవస్థ వస్తే తప్ప దేశంలో పేదరిక నిర్మూలన అంతం కాదు, నీ ఓటుతో మంచి వ్యక్తిని ఎన్నుకుని, మంచి సమాజాన్ని నడిపే విధంగా మనమే ఎన్నుకోవాలి, ఒక మంచి వ్యక్తికి ఓటు వేసి, రాజకీయాలలోకి కొత్త వరవడిని సృష్టించాలి తప్ప, కులానికి, డబ్బుకు ప్రాధాన్యత చూసి ఓటు వేస్తే,? ప్రపంచం చవిచూసిన మహమ్మారి కరోనా జబ్బు లాగా మనం ప్రోత్సహించినట్లే, కరోనాను చూసి మనం ఎలా జాగ్రత్త పడ్డామో!, కులముతో, డబ్బు తో, రాజకీయాలను చేసి, ప్రజా ప్రతినిధి కావాలని అనుకున్న వాళ్ళకు మీ ఓటుతో బుద్ధి చెప్పండి, వారసత్వ రాజకీయాలకు స్వస్తి చెప్పండి! చదువుకున్న వాళ్లకు కొత్త వారికిఅవకాశం ఇవ్వండి అని అన్నారు.

# అంగన్వాడీల సమ్మెకు పుత్తా సంఘీభావం



కమలాపురండిసెంబర్ 16 : (తరణం విలేఖరి)అంగ న్వాడీకార్యకర్తలు, హెల్పర్లు చేస్తున్న రాష్ట్రవ్యాప్త చేస్తున్న నిరవధిక సమ్మె శనివారంతో ఐదో రోజుకు చేరుకుంది. కమలాపురంలో ఐసిడిఎస్ కార్యాలయం వద్ద చేపట్టిన అంగన్వాడీల సమ్మెకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహ రెడ్డి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ5 లక్షలకు పెంచాలని, సర్వీసులో ఉ 0డి మృతి చెందిన అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులకు వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించడం తదితర డిమాండ్లతో సమ్మెకు వెళ్లి నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. అంగన్వాడీల న్యాయప రమైన డిమాండ్లను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అంగన్వాడీలు పూర్తిగా విస్మరించిందన్నారు. వీరి సమ్మెకు తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ఆయన ప్రకటిం చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కడప పార్లమెంటరీ "మైనారిటీ అధ్యక్షులు ఖాదర్ బాషా, రాక్షువరెడ్డి, ఎన్టియుని రాష్ట్ర నాయకులు శీలంశెట్టి మల్లేష్, ప్రభాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, సుబ్బరాయుడు యాదవ్, అబ్దుల్ నబి పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉచితంగా ఉపకరణాల పంపిణీచేసిన ఎంపీ

**డాక్టర్ భీశెట్టి వెంకట సత్యవతి**

(అనకాపల్లి.డిసెంబర్16, తరణం ప్రతినిధి)స్థానిక ఎన్టీఆర్ క్రీడా మైదానంలో శనివారం జిల్లాస్థాయిలో దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమం అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ భీశెట్టి వెంకట సత్యవతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రి నారాయణస్వామి,రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు, ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి విచ్చేశారు. ఎంపీ సత్యవతమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా ముఖ్య అతిథి కేంద్ర సహాయ మంత్రి నారాయణస్వామి మాట్లాడారు.దివ్యాంగులకు ఆసరాగా ఎంపీ డాక్టర్ సత్యవతమ్మ తలపెట్టిన ఈ కార్యక్రమం అభినందనీయం అన్నారు.దివ్యాంగుల సంక్షేమానికి కేంద్రం పెద్దపీట వేస్తోందన్నారు.దివ్యాంగులు పరికరాలను సద్వినియోగం చేసుకొని తమ జీవితాలకు బాటలు వేసుకోవాలని సూచించారు.ఎంపీ డాక్టర్ సత్యవతి సేవలను కొనియాడారు.అనంతరం వైసిపి ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి, డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు లు మాట్లాడుతూ ఈ ప్రపంచంలో సంపూర్ణ మానవుడంటూ ఎవరూ ఉండరన్నారు. సమస్యలను అధిగమిస్తూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగడం ద్వారానే జీవితానికి పరిపూర్ణత చేకూరుతుందని పేర్కొన్నారు.దివ్యాంగుల సంక్షేమానికి ఎంపీ సత్యవతి చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు.అనంతరం ఎంపీ డాక్టర్ బి వి సత్యవతి మాట్లాడుతూ దివ్యాంగులకు చేసిన సేవ నిజమైన సేవ అన్నారు.దివ్యాంగులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సహాయం వారి జీవితాల్లో అనేక మార్పులు తీసుకొస్తుంది అన్నారు.జిల్లాలో నాలుగు క్యాంపులు నిర్వహించి జిల్లా వ్యాప్తంగా 1043 మంది అర్హులైన దివ్యాంగులను ఎంపిక చేసినట్లు తెలిపారు. వారికి అవసరమైన పరికరాలను క్యాంపుల్లో తెలుసుకొని ఈ సమావేశంలో వాటిని అందజేశామని పేర్కొన్నారు.దివ్యాంగులకు 196 బ్యాటరీ ట్రై సైకిళ్లు,300 సాధారణ ట్రైసైకిళ్లు,వినికిడి పరికరాలు ఆర్టిఫిషియల్ లిమ్స్ పంపిణీ



చేసినట్లు తెలిపారు. విభిన్న ప్రతిభావంతులు వీటిని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దివ్యాంగులకు పింఛన్ తో పాటు ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని ఆమె తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ఎంపీ డాక్టర్ బీవీ సత్యవతి చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి ప్రశంసలు జల్లు కురుస్తోంది.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి,ఎమ్మెల్యేలు పెట్ల ఉమా శంకర్ గణేష్,అదీప్ రాజ్,విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జిల్లా పరిషత్ చైర్మన్ జలపల్లి సుభద్ర,రాష్ట్ర ఇన్ లాండ్ వాటర్ వేస్ అథారిటీ బోర్డు చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్,వైసిపి అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, అనకాపల్లి పట్టణ శాఖ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు,జే సి ఎస్ జిల్లా కోఆర్డినేటర్ పలకా రవి, జిల్లా కార్యదర్శి జాజుల రమేష్,ఎంపీపీలు గొర్లి సూరిబాబు,కలగా లక్ష్మీ గున్నయ్య నాయుడు,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బి శెట్టి వరాహ సత్యవతి,కార్పొరేటర్లు మందపాటి సునీత,జాజుల ప్రసన్నలక్ష్మి,మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు, మలసాల కిషోర్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంబేపల్లి హైస్కూల్లో "సెల్ఫీ విత్ టాపర్స్"





రాయచోటి డిసెంబర్ 16 తరణం ప్రతినిధి సమ్మేటివ్ అసెస్మెంట్ -1 (నిర్మాణాత్మక మూల్యాంకనం) పరీక్షలలో టాపర్లుగా నిలిచిన విద్యార్థులతో సెల్ఫీలు తీసుకుని సామాజిక మాధ్యమాల్లో ప్రచురించే కార్యక్రమం చేపట్టాలని రాష్ట్ర పాఠశాల విద్య గౌరవ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాశ్ వారి ఆదేశాల మేరకు శనివారం ఉదయం" సెల్ఫీ విత్ టాపర్స్" కార్యక్రమాన్ని చేపట్టినట్లు ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. పాఠశాల స్థాయిలో నిర్వహించే పరీక్షలలోటాపర్లుగా నిలిచిన విద్యార్థులలో మరింత చైతన్య పరిచేందుకు 'సెల్ఫీ విత్ టాపర్స్' దోహదపడుతుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. అంతేకాక సెల్ఫీ విత్ టాపర్స్' కార్యక్రమం ద్వారా బాగా చదివి మంచి మార్కులు సాధించాలనే పోటీతత్వం, పట్టుదల విద్యార్థుల్లో పెంపొందుతుందని ఆయనపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ధనుర్మాసం. , విశిష్టత, ధనుర్మాసంలో పండగలు.

కమలాపురండిసెంబర్ 16 (పి ఎస్ శ్రీనివాస్ రావు.), డిసెంబర్ 17 నుంచి ధనుర్మాసం ప్రారంభం. మహా విష్ణువుకు అత్యంత ప్రీతికరమైన మాసం. ధనుర్మాసమంతా విష్ణు పారాయణాలతో దేవాలయాలు మారుమోగుతాయి.. మార్గశిరం ఈ మాసంలోనే ధనుర్మాసం జరుగుతుంది... మాసాలలో మార్గశిరాన్ని నేనే అని విష్ణుమూర్తి స్వయంగా చెప్పుకున్నారంటే ఈ మాసానికి వున్న వైశిష్టత అర్థమవుతుంది..మార్గశిరం విశిష్టత. మార్గశిరం అంటే మార్గాల్లో శ్రేష్టమైనదని అర్థం. మార్గంలో సాధనం అనగా ఉపాయాల్లో గొప్పది. మార్గం అనగా కర్మయోగం, జ్ఞానయోగం, భక్తి యోగం. కార్తికేయుడు, కాలబైరవుడు, దత్తాత్రేయుడితోపాటు భగవద్గీత అవతరించింది కూడా ఈ మాసంలోనే కావడం విశేషం. మార్గశిర మాసం శ్రీకృష్ణతత్వానికి ప్రతీకగా నిలుస్తుంది. ఈ మాసంలో లక్ష్మీదేవిని, నారాయణుడిని తులసితో పూజిస్తే సకల సంపదలు కలుగుతాయని శాస్త్రాలు చెబుతున్నాయి.ధనుర్మాస విశిష్టత.మార్గశిర మాసంలో ధనురాశిలోకి సూర్యుడు ప్రవేశించి మకరరాశిలో సాగే కాలాన్ని ధనుర్మాసం అంటారు. విష్ణువుకు ప్రీతిపాత్రమైన ధనుర్మాసోత్సవాన్ని వైష్ణవులు ఎంతో పవిత్ర మాసంగా భావిస్తున్నారు. ఈనెల 17వ తేదీ నుంచి జనవరి 14న గోదాదేవి కల్యాణంతో ముగుస్తుంది. ధనుర్మాసం మొత్తం ఆధ్యాత్మికతతో ముడిపడి ఉంది. తెలుగు సంస్కృతిలో ధనుర్మాసం ఒక భాగం. నెలపాటు వైష్ణవ ఆలయాల్లో విశిష్ట పూజలు నిర్వహించారు. తిరుప్పావై పఠనం, గోదాకల్యాణం, ఆండాళమ్మ పూజలు నిర్వహించారు. తిరుమలలో సుప్రభాతం బదులు తిరుప్పావై పఠిస్తారంటే ఈ మాసానికి ఎంత పవిత్రత ఉందో తెలుసుకోవచ్చు. జరిగే ఆగమ శాస్త్ర కైంకర్యాలలో స్థానిక ఆచార, వ్యవహారాలు, సంప్రదాయాలు కలిసిన అంశాల్లో ధనుర్మాసం ఒకటి. ఈ మాసంలో ఉదయం, సాయంత్రం దీపారాధన చేయడం వల్ల లక్ష్మీదేవి అనుగ్రహంతోపాటు దరిద్రం దూరమవుతుందని భక్తుల నమ్మకం.గోదాదేవి ఆవిర్భావం.రోజుకు ఒక పాశురం చొప్పున 30 రోజులు 30 పాశురాలు పాడి గోదాదేవి ఆ రంగనాథునిలో ఐక్యం అయిపోయింది.ఉత్తరద్వార దర్శనభాగ్యం పరమ పవిత్రమైన ధనుర్మాసంలో మరో ప్రత్యేకమైన రోజు ముక్కోటి ఏకాదశి. ఈ రోజున అన్ని వైష్ణవ ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనం ఉంటుంది. ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న వారికి పునర్జన్మ ఉండదని పురాణాలు చెబుతున్నాయి. ముక్కోటి ఏకాదశి పర్వదినాన ఉపవాసం ఉ ంటే మూడుకోట్ల ఏకాదశుల వ్రతం ఆచరించినంత ఫలితం భక్తుల నమ్మకం. సంక్రాంతి సంబరాలుఅన్ని గ్రామాల్లో సంక్రాంతి సంబరాలు కనబడుతోంది. ఇళ్లముందు పెద్ద పెద్ద ముగ్గులు, గొబ్బెమ్మలు, హరిదాసులు, గంగిరెద్దులు, కొత్త బట్టలు, సాంప్రదాయ దుస్తులు, వంటకాలు, బంధువుల రాకపోకలు ఇలా గ్రామాల్లో పండుగ వాతావరణం మారుమోగుతుంది.ఈ ధనుర్మాసం లో వచ్చే పండుగలు. డిసెంబర్ 17 ప్రారంభండిసెంబర్ 18 సుబ్రమణ్య షష్ఠిడిసెంబరు 23 ముక్కోటి ఏకాదశి, గీతాజయంతిడిసెంబర్ 24 హనుమద్ వ్రతండిసెంబర్ 26 శ్రీ దత్త జయంతిజనవరి 12 వివేకానంద జయంతిజనవరి,14 భోగి,గోదాదేవి కళ్యాణ%శీ% ,ధనుర్మాసం ముగింపు.

# మురుగునీటి తో దుర్గందంగా గొల్లపల్లి.

**కాలువలు శుభ్రపరచాలని అర్జె వెంకటేష్ డిమాండ్.**

మదనపల్లె డిసెంబర్ 16, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి నియోజకవర్గం నిమ్మనపల్లి మండలం రాచవేటి వారి పల్లి గ్రామ పంచాయతీ గొల్లపల్లిలో మురుగునీటి కాలువలుశుభ్రం చేయకపోవడం తోదుర్గందంగా మారాయిని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి అర్జె వెంకటేష్ అన్నారు. శనివారం ఈ పరిస్థితి పై స్పందిస్తూ గ్రామం లో మురుగునీరు నిలచి దుర్వాసన వెదజల్లుతూ ఆనారోగ్య కరమైన వాతావరణం నెలకొందన్నారు. దింతో రోగాలు బారిన పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులపై పంచాయితీ సిబ్బంది కి పలు మార్లు చెప్పిన స్పందించ లేదన్నారు. దింతో మురిగు నీటి మధ్య స్థానిక ప్రజలు, పశువులు రాకపోకలు



సాగిస్తున్నారని, ఇప్పటికైనా పంచాయతీ పారిశుధ్య సిబ్బంది చర్యలు తీసుకోవడం తో పాటు మురుగు నీటి ని తొలగించి ఆరోగ్య కరమైన వాతావరణం నెలకొల్పాలని కోరారు.

17.12_Thur-Tharanam 1-8.qxd 12/16/2023 8:02 PM Page 7



# అంగన్వాడీలు సచివాలయ ఉద్యోగుల మధ్య చిచ్చు పెట్టడం మానుకోవాలి.

### ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తే అంగన్వాడీలు ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటుకు సిద్ధం.

### పార్టీలు, కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలతో అంగన్వాడీల సమ్మెకు ఉదృతం చేస్తాం.

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ



మదనపల్లె డిసెంబర్ 16, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :రాష్ట్రంలో దాదాపు 54 వేలకు పైబడి అంగన్వాడీ కేంద్రాలు, మూతవేసి లక్ష మందికి పైబడి అంగన్వాడి వర్కర్లు, సహాయకులు, ఆయాలు అంగన్వాడీలు ఐక్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీలకు ఇచ్చిన తెలంగాణ ప్రభుత్వం కన్నా అదనంగా వెయ్యి రూపాయలు వేతనం అమలు చేయాలని సమ్మె చేస్తుంటే ముఖ్యమంత్రి అంగన్వాడీలపై దాడులకు పూనుకుంటున్నదని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ తెలిపారు. శనివారం మదనపల్లి లో జరుగుతున్న అంగన్వాడీల సమ్మెలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ ఎమ్మెల్యే, మంత్రులు అంగన్వాడీల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకొని అంగన్వాడీల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని హితవు పలికారు. అంగన్వాడీల సమస్యలు పై వినతి పత్రం ఇవ్వడానికి ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ దగ్గరకు పోతే పెళ్లి కార్డు ఇవ్వడానికి వచ్చారా అంటూ వ్యంగ్యంగా మాట్లాడటం వాళ్ళను అవమానించడమే నన్నారు. బొబ్బిలి ఎమ్మెల్యే అంగన్వాడీలు మదమెక్కి సమ్మె చేస్తున్నారంటూ మాట్లాడడం సరికాదన్నారు. అధికార భలంతో అంగన్వాడీల సెంటర్లు తాళాలు పగలకొట్టి భయ భ్రాంతులకు గురి చేస్తే సమస్యలు పరిష్కారం కావని అంగన్వాడీలు సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పోలుసుల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మానుకోవాలని హితవు పలికారు. ఏఐటీయూసీ, సిఐటియు, ఐఎఫ్టీయు అనుబంధ అంగన్వాడీ సంఘాల నాయకులు చర్చలు పేరుతో రాష్ట్ర ప్రభుత్వం పిలిపించి సమస్యలు పరిష్కరించ కుండా మోసం చేస్తున్నారని, వేతనాలు పెంచబోమని మంత్రులు చెప్పడం అంగన్వాడీలను రాష్ట్ర వైసీపీ ప్రభుత్వం మోసం చేస్తున్నారన్నారు. అంగన్వాడీలు సమ్మె విరమించి సెంటర్లు తెరవాలని లేనిపక్షంలో ప్రభుత్వం అంగన్వాడీలను తొలగించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని చెప్పడం వల్ల ముఖ్యమంత్రి అంగన్వాడీల హామీ పట్ల మాట తప్పాడని,మడమ తిప్పాడని అందుకు రానున్న ఎన్నికల్లో ప్రభుత్వానికి ప్రత్యామ్నాయంగా వైసీపీ ప్రభుత్వాన్ని కూలదోసి మరో ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి అంగన్వాడీలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పి.రాజేశ్వరి, మదనపల్లె ప్రాజెక్టు అధ్యక్షురాలు మధుర వాణి, గంగాదేవి, విజయ, భాగ్యమ్మ, సుజనా, గీతా, లక్ష్మీదేవీ మరియు అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే పాఠశాల సమగ్రాభివృద్ధి.

### ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి.




రాయచోటి డిసెంబర్ 16 తరణం ప్రతినిధి తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే పాఠశాల సమగ్ర అభివృద్ధి సాధ్యమని ప్రధానోపాధ్యాయులు డాక్టర్ మడితాటి నరసింహారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉదయం తల్లిదండ్రుల ఉపాధ్యాయుల అసోసియేషన్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి 400 మందికి పైగా విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ తల్లిదండ్రులు సంపూర్ణ సహకారం అందిస్తే పాఠశాల అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేస్తూ ఉన్నారన్నారు. ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు కూడా కష్టపడి చదవాలన్నారు. అదృష్టాన్ని నమ్ముకుంటే కోటీశ్వరులు కాలేరని, విద్యార్థులు కష్టపడి ఇష్టపడి చదువు కుంటేనే ఆ చదువే వారిని కోటీశ్వర్లను చేస్తుందని చెప్పారు. విద్యార్థులు ఇంటిదగ్గర సెల్ఫోన్లకు, టీవీలకు పరిమితం కాకుండా చూడవలసిన బాధ్యత తల్లిదండ్రులదేనన్నారు. ఇంటిదగ్గర తమ పిల్లల నడవడికను విద్యార్థులు జాగ్రత్తగా గమనించాలన్నారు. మార్చిలో నిర్వహించే పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఇప్పటి నుండే ప్రణాళికా బద్ధంగా కృషి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ బుజ్జీ రెడ్డి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అవగాహన సదస్సు



ఒంటిమిట్ట డిసెంబర్ 16 తరణం విలేఖరి ఒంటిమిట్ట మండల పరిధిలోని కొత్త మాధవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శనివారం విద్యార్థులకు సీనియర్ సైంటిస్ట్ ఇస్రో శాటిలైట్ డిపార్ట్మెంట్ కు బెంగళూరుకు చెందిన అవ్వారు చందన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈమెకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగలక్ష్మి పాఠశాలలో ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు నాగలక్ష్మి మాట్లాడుతూ అవ్వారు చందన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్త మాధవరం పూర్వ విద్యార్థి కావడం తమ అదృష్టం అన్నారు. ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఎంతోమంది ఉన్నతమైన పదవులలో ఉండి దేశానికి సేవ చేస్తున్నారని అన్నారు. తమ విద్యార్థులు ఈ విధంగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందడం తమకు ఎంతో గర్వకారణంగా ఉందని ఆమె తమ విద్యార్థులను కొనియాడారు. ఈమె చంద్రయాన్ 3లో పాల్గొనడం, ఆమె మన గ్రామానికి చెంది ఉండడం సంతోషంగా ఉందన్నారు. సైంటిస్ట్ చందన మాట్లాడుతూ గురువులు చెప్పిన విద్యాబుద్ధులను చక్కగా నేర్చుకోవడం వల్ల ఇలాంటి ఉన్నత పదవులను అలంకరించామని అన్నారు. ప్రతి విద్యార్థి క్రమబద్ధంగా ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలను నేర్చుకుంటూ మంచి మార్గంలో నడుచుట వల్ల ఎంతటి గొప్ప కార్యమునైనా సాధించవచ్చునని ఆమె అన్నారు. సైన్స్ పట్ల విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమాన్ని నిర్వహించడం తమకు సంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థులు తెలియని విషయాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకొని ఎప్పటికప్పుడు తమ సమస్యలను నివృత్తి చేసుకోవడం వల్ల సైన్స్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చునని అన్నారు. ప్రతి ఒక్కరికి నిత్యజీవితంలో సైన్స్ ఉపయోగపడుతూ ఉందని అలాంటి దానిపై మక్కువ పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు పుష్పరాజు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లి నియోజక వర్గంలో వైయస్ఆర్సీపీలో యువకులకు కీలక పదవులు.

### వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షులుగా అశోక్ రాయల్.

### జనరల్ సెక్రెటరీగా రాజశేఖర్ రెడ్డి, ప్రశాంత్, గణేష్.



మదనపల్లె డిసెంబర్ 16, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి నియోజక వర్గంలోని యువకులకు వైఎస్ఆర్సిపిలో కీలక పదవులు లభించాయి. వైఎస్ఆర్సిపి కేంద్ర కార్యాలయం నుండి మదనపల్లి నియోజక వర్గానికి చెందిన 6 మంది యువకులకు కీలక పదవులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా శనివారం అశోక్ రాయల్ ను అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా జాయింట్ సెక్రెటరీగా ఏ రాజశేఖర్ రెడ్డి ప్రశాంత్ గణేష్ లను నియమించారు. వైసీపీ విద్యార్థి విభాగం జిల్లా జాయింట్ సెక్రెటరీలుగా ఎస్ షారుక్ ఖాన్, అన్వేష్ లను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వైసిపి తరపున పోటీ చేసే రాజంపేట ఎంపీ, మదనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించడానికి కృషి చేస్తామని చెప్పారు. ముఖ్యంగా యువకుల్లో చైతన్యాన్ని కల్పించి మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయడానికి యువత, ప్రజలు మద్దతు తీసుకుంటామని తెలిపారు. తమకి జిల్లా స్థాయి పదవులు ఇచ్చినందుకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే నవాజ్ భాషా, వైసిపి యువ నాయకులు డి. హర్ష వర్ధన్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

# మునగపాక లో హిందూ సమ్మేళనం




(అనకాపల్లి.డిసెంబర్16, తరణం ప్రతినిధి)మన దేవాలయాలు లో నిత్యం జరిగే కార్యక్రమాలు ఖచ్చితంగా జరుగుతూ ఉండాలని "సమరసతా సేవా ఫౌండేషన్" ఉత్తరాంధ్ర ధర్మ ప్రచారకులు ఆడారి గంగాధర్ అన్నారు,శనివారం నాడు మునగపాక మండల కేంద్రంలో శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం లో " సమరతా సేవ ఫౌండేషన్ "ఆధ్వర్యంలో నిర్వహించిన హిందూ సమ్మేళలో ముందుగా హాజరైన భక్తులతో మునగపాక లో ప్రధాన రహదారులగూండా, శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం వేదికపై భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ, రామనామం యొక్క గొప్పతనం తెలియజేస్తూ నేడు జీవన విధానంలో రామాయణం గాథ సంసార జీవితంలో ఏ విధంగా తోడ్పడుతుందో తెలియచెప్పారు,గురువులకు సత్కారాలు చేశారు.ఈ కార్యక్రమంలో "సమరసతా సేవ ఫౌండేషన్"అనకాపల్లి జిల్లా మహిళా ప్రముఖ్ శ్రీ పోతు రంగారావు,ధర్మప్రచారకులు నక్కా సత్యన్నారాయణ ఎలమంచిలి ఖండ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు,సంయోజక్ బి వి రమణ,మండల కన్వీనర్ ఆడారి లక్ష్మణరావు,కొణతాల వెంకటరావు,రాంబిల్లి మండల కన్వీనర్ చింతకాయల గగన్ కుమార్,అర్చకులు సత్తాడ కాళి, ముప్పిడి ఈశ్వరరావు, దశావతారం,తేలు నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు రుణం తీర్చుకుందాం

### ఐటి నిపుణులకు పిలుపునిచ్చిన చమర్తి జగన్ మోహన్ రాజు

### చమర్తి జగన్ మోహన్ రాజు కి ఘన స్వాగతం పలికిన టిడిపి ఐటీ నిపుణులు



రాజంపేట డిసెంబర్ 16 (తరణం ప్రతినిధి)బెంగళూరు టిడిపి ఫోరం ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటుచేసిన రాజంపేట పార్లమెంట్ సర్వసభ సమావేశానికి వారి ఆహ్వానం మేరకు కార్యక్రమానికి హాజరైన తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు.అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని,త్వరలో జరగబోయే ఎన్నికల్లో చంద్రబాబు రుణం తీర్చుకోవాలని ఐటీ నిపుణులకు పిలుపునిచ్చారు .అదేవిధంగా సొంత గ్రామాలలో ఓటర్ల జాబితాలో ఏవైనా అవకతవకలు జరిగి ఉంటే సరిదిద్దుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఐటీ నిపుణులకు సూచించారు.అనంతరం పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ని గజమాలతో ఘనంగా బెంగళూరు టిడిపి ఫోరం ఆధ్వర్యంలో సన్మానించారు.ఈకార్యక్రమంలో పెద్ద ఎత్తున టిడిపి ఐటి నిపుణులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడే పెన్షనర్స్ డే

### - పెన్షనర్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగముని రెడ్డి

కడప డిసెంబర్ 16 ( తరణం రాయలసీమ బ్యూరో)పెన్షనర్స్ డే ఎందుకు జరుపుకుంటున్నారు, విశేషమేమిటి అనే విషయాన్ని ప్రతి ఉద్యోగి, ప్రతి పెన్షనర్ తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది అని పెన్షనర్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగముని రెడ్డి అన్నారు. పెన్షనర్లందరూ పెన్షన్ తీసుకుంటూ వృద్ధాప్యంలో హాయిగా జీవిస్తున్నారంటే కారణం స్వర్గీయ డి .యస్. నకారా .ఈయన ఇండియన్ డిఫెన్స్ సర్వీసులో ఫైనాన్స్ అడ్వైజర్ గా ఉద్యోగం చేస్తూ 1972లో రిటైర్ అయిపోయినారు,పెన్షన్ సిస్టం బ్రిటిష్ వారు అమలులోకి తెచ్చినప్పటికీ కొన్ని కారణాల వలన స్వాతంత్ర్య అనంతరం ఆగిపోయింది,అప్పుడు నకారా నేను దేశానికి ఎంతో సేవ చేశాను, కాబట్టి వృద్ధాప్యంలో నేను జీవించడానికి ఆర్థికంగా ప్రభుత్వం తోడ్పాటును అందించాల్సిందేనంటూ సుప్రీంకోర్టులో కేసు వేశారు.ఈ కేసులో కేంద్ర ప్రభుత్వాన్ని ప్రతివాదిగా చేర్చారు. వాదనలు ముగిసిన తర్వాత అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి లెజెండరీ జస్టిస్ వైవి చంద్ర చూడ్ 1982 డిసెంబర్ 17, వ తేదీన పెన్షన్ అనేది ఉద్యోగి హక్కు అని, ప్రభుత్వం పెట్టే బిక్ష కాదని చారిత్రాత్మకమైన తీర్పును వెలువరించడం జరిగినది. అందుకే ఈ తీర్పును "మాగ్నా కార్టా"ఆఫ్ పెన్షనర్సగా చరిత్ర కెక్కినది.ఆ మహనీయుడు ఆరోజు చేసిన కృషి ఫలితంగా నేడు విశ్రాంత ఉద్యోగులందరూ సంతోషకరమైన జీవితాన్ని జీవిస్తున్నారుఈ వ్యక్తి కూడా నాకెందుకులే అని అనుకుని ఉంటే....ఎవరో ఒకరు వారే పోరాడతారులే అని అనుకుని ఉంటే.. ఈరోజు పరిస్థితి ఎంత దారుణంగా ఉండేదో, అని అన్నారు.అందుకే కారల్ మార్క్స్ అంటాడు "పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప" అనిఅందుకే నకారా చేసిన పోరాటం చరిత్రకెక్కినది.. ఒక హీరోగా నిలబెట్టినది.. ఈ సందర్భంగావారిని స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 17న పెన్షనర్స్ దినోత్సవం గా 1983 నుంచి జరుపుకోవడం జరుగుతుంది.ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని విశ్రాంత ఉద్యోగులందరికీ కడప ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ తరుపున "పెన్షనర్స్ డే" శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ రోజు కడప ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేసిన పెన్షనర్స్ డే ఉత్సవాలకు పెన్షనర్స్ అందరూ హాజరై,75 వసంతాలు పూర్తి చేసుకున్న ప్రభుత్వ పెన్షనర్లకు జరుగు సన్మాన కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు .

17.12_Thur-Tharanam 1-8.qxd 12/16/2023 8:02 PM Page 8



# అంగన్వాడీ సమ్మెలో పాల్గొన్న వారికి భోజనవసతి ఏర్పాటు చేసిన జనసేన పార్టీ నేత యల్లటూరు శ్రీనివాసరాజు





రాజంపేట.డిసెంబర్.16 (తరణం ప్రతినిధి)ఉమ్మడి కడప జిల్లా రాజంపేట పట్టణంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు నాయకులు చిట్వేల్ రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె లో పాల్గొన్న వారికి శనివారం భోజనవసతి ఏర్పాటు చేసిన రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నేత యల్లటూరు శ్రీనివాసరాజు.ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షురాలు ఈశ్వరమ్మ మరియు కమిటీ సభ్యులు విజయ, అమరావతి ,శివరంజని, అందరూ కలిసి శ్రీనివాసరాజు కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాయలసీమ రీజనల్ కోఆర్డినేటర్ కుప్పాల జ్యోతి ,రాజంపేట జనసేన నాయకులు పివిఆర్ కుమార్ , మంచుకంటి రవి ,రాజేష్ వర్మ, నవీన్ ,గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్. కు.ప్రతిష్టాత్మక డి.జి.పి డిస్క్ కమెండేషన్ అవార్డు



కడప డిసెంబర్ 16 (క్రైమ్ రిపోర్ట్) ప్రతిష్టాత్మక డి.జి.పి డిస్క్ కమెండేషన్ అవార్డుకు జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ఎంపికయ్యారు. శనివారం రాష్ట్ర డి.జి.పి కె.వి రాజేంద్రనాథ్ రెడ్డి చేతులమీదుగా అవార్డు ను అందుకున్నారు. కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్, 'దిశ', శాంతిభద్రతల విభాగంలో అత్యుత్తమ పనితీరు కనబరచిన ఐ.పి.ఎస్ అధికారులకు కమెండేషన్ అవార్డు ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలో మంగళగిరి పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జరిగిన అవార్డుల ప్రధాన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అవార్డును అందుకున్నారు.

# రాజంపేట అసెంబ్లీ టిడిపి నాయకులతో సమావేశం

## టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల



రాజంపేట. డిసెంబర్. 16 (తరణం ప్రతినిధి)తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు శనివారం రాజంపేట పట్టణం బత్యాల భవన్ నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో రాజంపేట నియోజకవర్గం లోని అన్ని మండలాల తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులతో కలసి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం ఈనెల 20వ తేదీ నాటికి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ముగింపు సందర్భంగా ఈనెల 20వ తేదీన నెల్లిమర్ల నియోజకవర్గం భోగాపురం మండలం పోలిపల్లి లో ఎన్నికల శంఖారావం సభ భారీ స్థాయిలో నిర్వహించనున్నారన్నారు. ముఖ్యంగా ఆ సభకు మన నియోజకవర్గంలో ఉన్న 287 పోలింగ్ బూతుల నుండి ప్రతి బూతుకు ఇద్దరు చొప్పున పాల్గొని ఎన్నికల శంఖారావం సభను విజయవంతం చేయవలసిందిగా కోరారు.అలాగే "భవిష్యత్తు కు గ్యారంటీ" రిజిస్ట్రేషన్లు ప్రతి బూతులో ఇంకా పూర్తి కాలేదని అన్ని బూతులతో ఈ నెల 25వ తేదీ లోపు పూర్తిస్థాయిలో కంప్లీట్ చేయాలని తెలియజేశారు.భవిష్యత్తు కు గ్యారంటీ రిజిస్ట్రేషన్ చేయడానికి మొబైల్ నెట్వర్క్ లేని(అందని)చోట మాన్యువల్ గా కుటుంబ సమాచారాన్ని తీసుకొని ఆ సమాచారం తీసుకున్నట్లు వారి దగ్గర తీసుకున్నట్లు ఫోటో దిగి నియోజకవర్గ కార్యాలయానికి అందజేయాలని అన్నారు.ఈరోజుటి వరకు "భవిష్యత్తు కు గ్యారెంటీ" కార్యక్రమంలో 50 శాతం పూర్తిచేసిన 13 మంది బూత్ కన్వీనర్లను అభినందించారు.భవిష్యత్తు గ్యారెంటీ" కార్యక్రమంలో 85.85 పూర్తిచేసి మొదటి స్థానంలో నిలిచిన 127వ బూత్ కన్వీనర్ రుద్రరాజు జనార్ధన్ రాజును, మరియు 85.71 శాతం పూర్తి చేసి రెండవ స్థానంలో నిలిచిన జగదాబి రాజేంద్ర ప్రసాద్ రాజును ప్రత్యేకంగా అభినందించి వారు ఈ స్థానాల్లో నిలబడ్డానికి ఎలా కృషి చేశారో అన్ని బూత్ కన్వీనర్లకు మీ సూచనలు సలహాలు అందజేయాలన్నారు.పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్నప్పుడు నాయకులు, కార్యకర్తలపై పెట్టిన వివరాలను మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జీలు సేకరించి వాటిని కూడా పార్టీ నియోజకవర్గ కార్యాలయానికి 18వ తేదీ సాయంత్రం 5:00 గంటల లోపు పంపాలని తెలిపారు.తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నిర్దేశించిన పార్టీ కార్యక్రమాలను ప్రతి కార్యకర్త బాధ్యతగా తీసుకొని పనిచేయాలని, 2024లో పార్టీ గెలుపే లక్ష్యంగా కలిసి సమిష్టిగా కృషి చేద్దామని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్,యూనిట్ ఇన్చార్జీలు, బూత్ కన్వీనర్లు ఇంకా పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడిల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

## టిడిపి నాయకులు గంటా నరహరి



రాజంపేట .డిసెంబర్. 16 (తరణం ప్రతినిధి)రాజంపేట పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట గత 5 రోజులుగా నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు శనివారం టిడిపి నేత నేత గంటా నరహరి వారిని కలిసి మద్దతు తెలిపి అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అన్నారు.ఈ సందర్భంగా నరహరి మాట్లాడుతూ వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం అంగన్వాడిల సమస్యలను పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు.పెరిగిన ధరలకు అనుగుణంగా అంగన్వాడీ కార్యకర్తలకు కనీస వేతనం 26 వేలు ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పాదయాత్ర సమయంలో అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలని వారు పేర్కొన్నారు.అంగనవాడీల సమస్యలు పరిష్కరించేవరకు తెలుగుదేశం పార్టీ వారికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, సిఐటియు రవికుమార్, ఎమ్మెస్ రాయుడు మహేష్ శివరామకృష్ణదేవరా అంగన్వాడి కార్యకర్తలు హెల్పర్లు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ పరిమితిని రూ 25 లక్షలకు పెంచడం చారిత్రాత్మకం...

## డిసెంబర్ 18 నుంచి కొత్త ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ...

## ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి



అన్నమయ్య డిసెంబర్ 16 తరణం బ్యూరో పేదల ఆరోగ్య సంజీవిని డా వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకమని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు,ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వ వైద్యశాలల్లో కార్పొరేట్ వైద్యాన్ని అందించడంతో పాటు ప్రైవేటు ఆస్పత్రుల్లోనూ అధునాతన వైద్య సేవలు పొందేలా ఆరోగ్యశ్రీని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం బలోపేతం చేస్తోందన్నారు.రూ 5 లక్షల పరిమితి ఉన్న ఆరోగ్యశ్రీ కార్డు పరిమితిని సీఎం జగన్ ఏకంగా రూ 25 లక్షలకు పెంచడం చారిత్రాత్మకమన్నారు. వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ కార్డు ఉందంటే.. ఆ వ్యక్తికి రూ.25 లక్షలు వరకూ వైద్యం ఉచితంగా లభిస్తుందన్నారు.ఎలాంటి సమస్యలు వచ్చినా వైయస్సార్ ఆరోగ్యశ్రీ అండగా నిలుస్తుందన్నారు. అన్ని రకాల క్యాన్సర్ లకు పరిమితి లేకుండా ఉచితంగా వైద్యం అందిస్తున్నారన్నారు.వార్షిక ఆదాయం రూ.5 లక్షలు ఉన్న ప్రతి ఒక్క కుటుంబాన్ని ఆరోగ్యశ్రీ పరిధిలోకి చేర్చడంతో రాష్ట్రంలో 90 శాతం కుటుంబాలు ఆరోగ్యశ్రీతో లబ్ది పొందుతున్నామన్నారు.ఈనెల 18 నుంచి కొత్త ఆరోగ్యశ్రీ కార్డులను ప్రభుత్వం పంపిణీ చేస్తుందని, రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1.42 కోట్ల కొత్త కార్డులను పంపిణీ చేస్తున్నారన్నారు.ఈ నెల 18 న గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేతులమీదుగా మెగా ఆరోగ్యశ్రీ అవేర్ నెస్ ప్రోగ్రామును ప్రారంభిస్తున్నారన్నారు. ఆరోగ్యశ్రీ కార్డు తో పాటు ఆరోగ్యశ్రీ బ్రోచర్లను కూడా పంపిణీ చేసి, ఆరోగ్యశ్రీ యాప్ ను డౌన్ లోడ్ చేయించడం జరుగుతుందన్నారు క్యూ ఆర్ కోడ్ లతో కూడిన ఆరోగ్యశ్రీ కార్డుల జారీ...క్యూ ఆర్ కోడ్ లతో కూడిన ఆరోగ్యశ్రీ కార్డులను ప్రభుత్వం జారీ చేస్తోందన్నారు. క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసిన వెంటనే కార్డులో ఉన్న సభ్యుల యొక్క మెడికల్ రికార్డులను చూసుకునే సౌలభ్యం ఉంటుందన్నారు.విస్తృత ప్రచారం నిర్వహించాలి...ఆరోగ్యశ్రీ కింద పేర్కొన్న వ్యాధులు, విధానాల గురించి విస్తృతంగా ప్రచారం చేయడం కోసం ఆరోగ్యమిత్రలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సీహెచ్ఓలు విస్తృతంగా ఆరోగ్యశ్రీ పథకం పై అవగాహన కల్పించాలన్నారు.ప్రతి ఒక్కరూ ఆరోగ్యశ్రీ యాప్ ను గూగుల్ ప్లే స్టోర్ లో ఆరోగ్య శ్రీ యాప్ ను డౌన్ లోడ్ చేసుంటే సభ్యుల యొక్క ఆధార్ నెంబర్ కానీ, ఆరోగ్య శ్రీ కార్డు నెంబర్ ద్వారా కానీ లాగిన్ అయ్యే వెసులుబాటు ఉందని, ఈ యాప్ ద్వారా ఆరోగ్యశ్రీ ద్వారా గుర్తింపు పొందిన ఆసుపత్రుల వివరాలు, ఆరోగ్యమిత్రుల వివరాలు ,బ్లడ్ బ్యాంకుల వివరాలు,మెడికల్ స్టోర్ ల వివరాలు , జి పి ఎస్ లొకేషన్ కూడా చూసుకోవచ్చునన్నారు.జగన్ పాలనలో ఆరోగ్యశ్రీ బలోపేతం...దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. వైఎస్ఆర్ స్పూర్తితో సీఎం జగన్ ఆరోగ్యశ్రీ ని మరింత బలోపేతం చేస్తున్నారన్నారు.టిడిపి హయాంలో ఆరోగ్యశ్రీ క్రింద 1059 జబ్బులకు చికిత్సలు/ శస్త్ర చికిత్సలు ఉండగా జగన్ పాలనలో 3257కు పెంచారన్నారు.గత పాలనలో ఆరోగ్యశ్రీ కార్డు పరిమితి రూ 2 లక్షలు ఉండేదని ,జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే రూ 5 లక్షలకు పరిమితిని పెంచి,ఇప్పుడు ఏకంగా రూ 25 లక్షల వరకు పరిమితిని పెంచారన్నారు.35 ఎకరాల తడి, పొడి భూములున్నా, సొంత కారు వున్నా ఆరోగ్య సంరక్షణ కోసం ఆరోగ్యశ్రీ కార్డుని మంజూరు చేస్తున్నారన్నారు.చికిత్సలు/ శస్త్ర చికిత్సల అనంతరం రోగి విశ్రాంతి తీసుకునే సమయంలో భత్యం క్రింద వైఎస్ఆర్ ఆరోగ్య ఆసరా ద్వారా 1519 రకాల జబ్బులకు రోజుకు రూ 225 ను అందించడం దేశ చరిత్రలోనే ఒక రికార్డు అని అన్నారు. రాష్ట్ర ప్రజలకు హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై వంటి రాష్ట్రాలలో కూడా సూపర్ స్పెషాలిటీ జబ్బులకు పథకం క్రింద వైద్యం అందేలా సీఎం జగన్ చర్యలు తీసుకున్నారన్నారు. ఇతర రాష్ట్రాల వారు మన రాష్ట్రంలో ఎక్కడైనా ప్రమాదాలకు గురై అత్యవసర పరిస్థితుల్లో ఉంటే 23 విభాగాల ప్రమాదాలకు ఆరోగ్యశ్రీ క్రింద ఉచిత వైద్యం అందిస్తుండడం సీఎం జగన్ మంచి మనసుకు నిదర్శనమన్నారు. సంవత్సరం పాటు ఉచితం గా మందులు అందించే పాలో అప్ మెడికల్ ప్యాకేజీలను కూడా సీఎం జగన్ పెంచారన్నారు.నెట్ వర్క్ ఆసుపత్రుల బిల్లులను త్వరితగతిన చెల్లిస్తున్నారన్నారు.డయాల్ సిస్ రోగులకు రూ 10 వేలు ప్రతి నెలా పెన్షన్ అందిస్తున్నారన్నారు.త్వరలో అందుబాటులోకి రానున్న రాయచోటి వందపడకల ఆసుపత్రి... వచ్చే వారంలో రాయచోటిలో వందపడకల ఆసుపత్రి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని శ్రీకాంత్ రెడ్డి అన్నారు.కడప లో రిమ్స్ ను సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి గా అభివృద్ధి,క్యాన్సర్ ఆసుపత్రి,మానసిక ఆసుపత్రులు త్వరలో అందుబాటులోకి వస్తాయన్నారు. ఉద్దానంలో మాదిరిగా కిడ్నీ ఆసుపత్రిని రాయచోటిలో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

# ఆమోదయోగ్యమైన ఓటరు జాబితా రూపొందించడమే లక్ష్యం.

## నియోజకవర్గం ప్రత్యేక అధికారిణి ఎం.ధనలక్ష్మీ.



మదనపల్లె డిసెంబర్ 17, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :అందరికీ ఆమోద యోగ్యమైన ఓటరు జాబితా రూపొందించడమే లక్ష్యమని మదనపల్లె నియోజకవర్గం ప్రత్యేక అధికారిణి ఎం.ధనలక్ష్మీ పేర్కొన్నారు. ఇటీవల ఎన్నికల కమిషన్ రెండు రోజులపాటు ఓటరు జాబితాలో సవరణలకు అవకాశం కల్పించింది. అందులో భాగంగా అన్ని రాజకీయ పార్టీల నాయకులకు దీనిపై అవగాహన కల్పించింది. లోపాల సవరణ అనంతరం ఓటరు జాబితాలని పరిశీలించడానికి ఒక్కో నియోజకవర్గానికి ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేశారు. డిపిఓ ధనలక్ష్మిని మదనపల్లి నియోజకవర్గం పరిశీలకులుగా నియమించింది. ఇందులో భాగంగా ఆమె శనివారం మదనపల్లి పట్టణంలోని దేవాలయం వీధి పోలింగ్ బూతు, గ్రామీణ ప్రాంతమైన చిప్పిలి పోలింగ్ బూతులలోని ఓటర్ జాబితాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారిణి ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో అమూల్యమైందన్నారు. దేశంలోని ప్రతి పౌరుడికి రాజ్యాంగం ఓటు హక్కును ప్రాథమిక హక్కుగా కల్పించిందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ఎన్నికల అధికారులు, బిఎల్వోలు మార్పులు, చేర్పులు అనంతరం పకడ్బందీ ఓటర్ జాబితాను రూపొందించారన్నారు. అయితే ఇంకా ఏమైనా లోపాలు ఉన్నచో వాటిని సరిదిద్ది ప్రతి ఒక్కరికి ఓటు హక్కు వినియోగించు కునేలా చూస్తామన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VILLAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.